

## స్వామి వారి విశిష్టత ప్రపంచానికి తెలిసే మంచి అవకాశం

టెంపుల్ టూరిజం ఏర్పాటుకు ఇది ఒక మంచి అవకాశం

జిల్లా కలెక్టర్ హనుమంతరావు


యాదగిరిగుట్టలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ పర్యటన సందర్భంగా ఏర్పాట్ల పరిశీలన

2వ పేజీలో..


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 14, మే 2025 | 16 పేజీలు



## బుద్ధవనాన్ని సందర్శించిన.. సుందరీమణులు

2 లో..

- జానపద గిరిజన నృత్యంతో ఘన స్వాగతం
- భారీ భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు
- స్వాగతం పలికిన కలెక్టర్ ఇలా త్రిపాటి, ఎస్పీ శరత్ చంద్ర పవర్
- తెలంగాణ ప్రాముఖ్యతను వివరించిన ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

నాగార్జునసాగర్, ప్రభాతవార్త మే 13

నాగార్జున సాగర్ తీరం అందాల అంచున, వెలసిన బుద్ధవనం లో బుద్ధ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రపంచ మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా సోమవారం 22 ఆసియా దేశాల సుందరీమణుల పోటీదారుల బృందం నాగార్జునసాగర్ బుద్ధవనం సందర్శించారు, సుందరీమణులకు ఘనంగా స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్, హాజరైన ఎమ్మెల్యేలు

## అర్హత లేకుండా వైద్య సేవలు చేస్తే క్రిమినల్ చర్యలు

ఆపిల్ స్కాన్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్ మూసివేత

సాయి గణేష్, శ్రీకృష్ణ హాస్పిటల్స్‌పై కమిటీ విచారణ

కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





2వ పేజీలో..



## ఫలించిన చర్చలతో.. పరీక్షలు

### సమ్మె విరమించిన ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు

- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించేందుకు అంగీకరించిన ప్రభుత్వం
- నేటి నుంచి జరగనున్న డిగ్రీ పరీక్షలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 36 కేంద్రాలు
- పాత హాల్ టికెట్లతో పరీక్షలకు హాజరు కావచ్చు
- సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) : ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజ మాన్యాలు డిగ్రీ వార్షిక పరీక్షల నిర్వహణకు ముందు కు రాలేదు. కొద్దిరోజులుగా పరీక్షల షెడ్యూల్ ప్రకటి స్తూ వాయిదా వేస్తూ వచ్చారు. ఉన్నత విద్యాశాఖ అధికారులు పరీక్షల షెడ్యూల్ ప్రకటిం చడం ఆ తర్వాత ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజ మాన్యాలు పరీక్షల నిర్వహణ కు మొగ్గు చూప కపోవడం తో మూడు నాలుగు సార్లు పరీక్షలు వాయిదా వేశారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళ నకు గురయ్యారు. నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి లోని విద్యార్థులు పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వచ్చారు. తాము పోస్ట్ గ్రాడ్యుయేషన్, బిఈడి, లా సెట్ తదితర ప్రవేశ పరీక్షలు రాసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో డిగ్రీ పరీక్షలు నిర్వహిం చడంలో జాప్యం జరుగుతుండడంతో నష్టపోవాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక దశలో పరీక్షలు జరుగుతాయా అనే సందేహం విద్యార్థుల్లో ఏర్పడింది.

## బ్యాన్ ఉన్నప్పుడే బదిలీ చేస్తారా

ప్రభాతవార్త -భువనగిరి

బ్యాన్ ఉన్న సమయంలో బదిలీ అయిన ఉద్యోగుల వేతనాల బిల్లులను మేము చెల్లించే ప్రసక్తే లేదు. అందుకు మా నిబంధనలను ఒప్పుకోవంటూ అసిస్టెంట్ పే అండ్ ఎక్కౌంట్ శాఖ అధికారిణి కుండ బద్దలు కొట్టింది. ఉద్యోగుల పరిపాలన సౌలభ్యంలో భాగంగా ఇటీవల బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన బదిలీ ఉత్తర్వుల జారీ విధానాన్నే ఆమె నిర్మోహమాటంగా తప్పుపట్టింది. బకాయి వేతనాలు రావాలంటే మిమ్ములను బదిలీ చేసిన

2లో..





- బ్యాన్‌లో బదిలీ చేస్తే వేతన బిల్లులు చేయడం కుదరదు
- రూల్స్ నాకు తెలుసా.. మీకు తెలుసా..
- ప్రత్యేక జిఓ ఇస్తేనే జీతాల బిల్లులు సాధ్యం
- తేల్చి చెప్పిన పే అండ్ ఎకౌంట్స్ అధికారిణి
- త్రిశంకు స్వర్గంలో బాధిత ఉద్యోగులు
- అధికార యంత్రాంగాన్ని కుదిపేస్తున్న వైనం
- పే అండ్ ఎకౌంట్స్ శాఖతోనే బకాయిల చెల్లింపులు

## ఫలించిన చర్చలతో పరీక్షలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు సమ్మె చేపట్టారు. కోట్ల రూపాయల్లో బకాయిలు ఉన్నాయని చెల్లించడంలో ప్రభుత్వము నిరక్ష ్యం చేస్తుండటంతో కళాశాలల నిర్వహణ ఇబ్బందిగా మారిందని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన బాటపట్టాయి. సమ్మె చేపట్టాయి. ఈ క్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండల చైర్మన్ బాలకృష్ణారెడ్డి కి సమస్యలను ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ విన్నవించారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో బాలకృష్ణారెడ్డి చర్చలు చేసి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, చెల్లించేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని హామీ ఇచ్చిన మీదట పరీక్షల నిర్వహణకు సహకరిస్తామని యాజమాన్యాలు ఒప్పుకున్నాయి. బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వము సానుకూలంగా ఉందని బాలకృష్ణారెడ్డి వారికి తెలిపారు. రాష్ట్రంలో ఏడువేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉండగా అందులో 300 కోట్లు వెంటనే ఇచ్చేందుకు ప్రభుత్వము అంగీకారం తెలిపిందని బాలకృష్ణారెడ్డి వెల్లడించడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పరీక్షల నిర్వహణకు ముందుకొచ్చారు. దీంతో పరీక్షల నిర్వహణపై సందిగ్ధత తొలగింది. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి జరగాల్సిన ప్రాక్టికల్స్, 11వ తేదీ నుంచి జరగాల్సిన డిగ్రీ పరీక్షలను ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు బహిష్కరించాయి. సంబంధిత అధికారులు కళాశాలల యాజమాన్యాలతో చర్చలు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. తిరిగి ఈనెల 14వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహించేందుకు నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధికారులు ఈనెల ఆరవ తేదీన షెడ్యూల్ విడుదల చేశారు. విద్యార్థుల హాల్ టికెట్స్ కూడా ఆన్లైన్లో పెట్టారు. ఈ నేపథ్యంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించేంతవరకు పరీక్షలు నిర్వహించమని కళాశాలల యాజమాన్యాలు తేల్చి చెప్పడంతో తిరిగి పరీక్షల నిర్వహణపై సందిగ్ధత నెలకొంది. ఎట్టకేలకు ఈనెల 12న ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలతో ఉన్నత విద్యా మండల చైర్మన్ బాలకృష్ణారెడ్డి చర్చలు జరిపి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా సమస్యకు పరిష్కారం దొరికింది. ప్రభుత్వ హామీ మేరకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో నేటి నుంచి మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కాలేజీల్లో వార్షిక పరీక్షలు జరగనున్నాయి. నల్లగొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరీక్షల నిర్వహణకు 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలోని డిగ్రీ కళాశాలల విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలకు 29,555 మంది విద్యార్థు లు హాజరు కానున్నారు. ఇందులో రెండో సెమిస్టర్ పరీక్షలకు 10,408 మంది విద్యార్థులు, నాలుగవ సెమిస్టర్ కు 8,660 మంది విద్యార్థులు, ఆరవ సెమిస్టర్ కు 8,447 మంది రెగ్యులర్ విద్యార్థులు ఉన్నారు. వీరితోపాటు బ్యాక్లాగ్ విద్యార్థులు ఒకటవ సెమిస్టర్ పరీక్షలకు 6,066 మంది, మూడవ సెమిస్టర్ కు 5,109 మంది, ఐదవ సెమిస్టర్ కు 4,171 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నేటి నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పాత హాల్ టికెట్లతోనే విద్యార్థులు పరీక్షలకు హాజరు కావచ్చు అని మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరీక్షల విభాగం అధికారులు తెలిపారు. ఏప్రిల్ 11వ తేదీన పరీక్షలు జరగాల్సిన సమయంలో విడుదల చేసిన హాల్ టికెట్లతో హాజరు కావచ్చు అని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు కళాశాల గుర్తింపు కార్డు లేదా ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డులతో వస్తేనే పరీక్షా కేంద్రాల వద్ద అనుమతిస్తారని పేర్కొన్నారు. ఎఫ్ సెట్ ఫలితాలు విడుదలతో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవచూపటంతో ఎట్టకేలకు పరీక్షల నిర్వహణకు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ముందుకు రావడంతో నేటి నుంచి పరీక్షలు జరగనున్నాయి. దీంతో విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. జూన్ మాసంలో పలు ప్రవేశ పరీక్షలు జరగనున్నాయి. సదరు పరీక్షలకు హాజరయ్యేందుకు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా పోతుంది. ప్రవేశ పరీక్షలు రాసేందుకు సిద్ధం కావచ్చు. ఇది ఇలా ఉండగా నల్లగొండ మహాత్మా గాంధీ, కాకతీయ, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఈనెల 14న వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండగా ఈనెల 15 నుంచి పాలమూరు యూనివర్సిటీ, 16 నుంచి తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రారంభం కానున్నాయి.

## స్వామి వారి మహిమ ఆలయ విశిష్టత ప్రపంచానికి తెలిసే మంచి అవకాశం..

**యాదగిరిగుట్ట మే 13 ప్రభాతవార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి ఈనెల 15వ తారీకు గురువారం మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ సుమారు పదిమంది స్వామివారి దర్శనానికి రానున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర శర్మ. జిల్లా యంత్రాంగం రెవెన్యూ సిబ్బంది ఆలయ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గురువారం మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ స్వామివారిని దర్శనానికి యాదగిరిగుట్టకు రానున్న సందర్భంగా తెలంగాణ సాంప్రదాయాలతో తో స్వాగతం పలుకుతూ స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ ప్రతిష్ట మహిమలు ప్రపంచ దేశాలకు తెలియజేసే అవకాశంతోపాటు టెంపుల్ టూరిజం ఏర్పాటుకు ఇది ఒక మంచి అవకాశం గా భావిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఆలయ అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి ఆలయ ఈవో వెంకటరావు సూచనల మేరకు పూర్తిస్థాయిలో ప్రపంచ సుందరి మనుల పర్యటనకు ఏర్పాట్లు చేస్తున్నట్టుగా తెలిపారు. పర్యటన వివరాలు వెల్లడిస్తూ మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ కొండపైకి చేరుకొని ముందుగా అఖండ దీపం వెలిగించిన అనంతరం తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం స్వాగతం పలుకుతూ తూర్పు రాజగోపురం ద్వారా ఆలయం లోపలికి ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం నిర్వహించి ఆలయ అధికారుల చేతులకు మీదుగా స్వామివారి ప్రసాదాలను అందజేసి తిరుగు ప్రయాణం చేస్తారని తెలిపారు. ఈ పర్యటన మొత్తం సుమారు గంటన్నర సమయం పడుతుందని తెలుపుతూ ఈ సమయంలో జిల్లా యంత్రాంగం తోపాటు ఆలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది అలర్ట్ గా ఉండి వచ్చేటటువంటి అతిధులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఆధ్యాత్మిక భావంతో స్వామివారిని దర్శించుకుని వెళ్లే విధంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు..

## అర్హత లేకుండా వైద్య సేవలు చేస్తే క్రిమినల్ చర్యలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

అర్హత లేని వైద్యులు చికిత్స చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడితే క్రిమినల్ చర్యలు తీసుకోవటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ, టి జి యం సి, ఐ యమ్ ఎ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడే వైద్య వృత్తిపై సమాజం లో గౌరవం ఉన్నదని అట్టి వైద్య వృత్తి పై ప్రజలు నమ్మకం కోల్పోకుండా వైద్యులు భాద్యతగా ఉండాలి అని తెలిపారు. అర్హత లేని వ్యక్తులు వైద్యులుగా వ్యవహారిస్తూ నకిలీ డిగ్రీ లతో క్షేత్ర స్థాయి లో చికిత్స లు అందిస్తు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదం లోకి నేడుతున్న వైద్యులని ఉపేక్షంచేది లేదని ఐపీసి ప్రకారం క్రిమినల్ కేసు లు నమోదు చేస్తామని తెలిపారు. డి యం అండ్ హెచ్ ఓ అలాగే ఐ యం ఏ ప్రతినిధులు 3 బృంధాలుగా ఏర్పడి క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్, పి సి పి యన్ డి టి యాక్ట్ లలోని నిబంధనల ప్రకారం జిల్లాలోని ప్రతి హాస్పిటల్ ని, డయాగ్నస్టిక్ సెంటర్లని పరిశీలించి అర్హత లేని డాక్టర్లను, ల్యాబ్ టెక్నీషియన్స్ లను ,రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ లేని డాక్టర్లను, ఒక హాస్పిటల్ లో అనుమతి తీసుకొని మరో హాస్పిటల్ లో పని చేసే వారిని గుర్తించి వారికి నోటీసులు ఇచ్చి విచారించాలని తెలిపారు. విచారణలో తప్పు అని రుజువైతే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. అనుమతి తీసుకునేటప్పుడు ఉన్న డాక్టర్ ప్రస్తుతం లేకపోతే కొత్త డాక్టర్ వివరాలను సమర్పించాలని హాస్పిటల్ యజమాన్యానికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. హాస్పిటల్ లో ప్రైమరీ డాక్టర్ ఉంటేనే కన్సల్టెన్సీ డాక్టర్ కి అనుమతి ఇవ్వాలని అలాగే కన్సల్టెన్సీ డాక్టర్ లు ఎన్ని రోజులు ఏఏ సమయాలలో హాస్పిటల్ ని సందర్శిస్తారో అట్టి వివరాలను తెలియజేయాలనీ హాస్పిటల్స్ యాజమాన్యానికి సూచించారు. మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ లో అర్హత ఉన్న డాక్టర్లు, స్తాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ ఉన్నారో లేరో పరిశీలించి నోటీసులు ఇచ్చి లేకపోతే హాస్పిటల్ పడకల సామర్థ్యము తగ్గించాలని డి యం హెచ్ ఓ కి సూచించారు. ప్రతి రోజు 3 బృందాలు పరిశీలించిన హాస్పిటల్ వివరాలు డి యం హెచ్ ఓ తెలియజేయాలనీ, అలాగే ప్రతి వారం వైద్య ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట పట్టణంలో అర్హత లేకుండా నిర్వహిస్తున్న ఆపిల్ స్కాన్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్ లు మూసి వేయటం జరిగిందని సాయి గణేష్ హాస్పిటల్, శ్రీ కృష్ణ హాస్పిటల్ పై ఆర్డీవో అధ్యక్షతన డి యం హెచ్ ఓ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి సీనియర్ డాక్టర్, ఐ యం ఎ నుండి ఒక్క డాక్టర్ సభ్యులుగా విచారణ కమిటీ ఏర్పాటు చేయటం జరిగిందని నోటీసులు ఇచ్చి విచారించాలని విచారణలో అర్హత లేని డాక్టర్ లతో తప్పుడు అనుమతులతో హాస్పిటల్ నిర్వహిస్తున్నట్లు రుజువైతే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యాధి తగ్గించి ప్రాణాలు కాపాడుతారని డాక్టర్ పై నమ్మకం తో హాస్పిటల్ కి వస్తారని వారి నమ్మకం కోల్పోకుండా భాద్యతయుతంగా డాక్టర్లు విధులు నిర్వహించాలని వైద్యం అనేది వ్యాపారం దృష్ట్యా కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి వైద్య సేవలు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు హాస్పిటల్ భవనం కి అనుమతి ఇచ్చేటప్పుడు హాస్పిటల్ వివరాలు సేకరించాలని సూచించారు. ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డి యం హెచ్ ఓ లు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జయ మనోహరి, పి యం హెచ్ యన్ డాక్టర్ అనితరాణి ఐ యం ఏ ప్రతినిధులు డాక్టర్ దయాకర్ రెడ్డి, డాక్టర్ రమేష్, డాక్టర్ ఆనంద్ గాంబ్లె, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అనూష, టి జి యం సి సభ్యులు రాజీవ్ నాయక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనాన్ని సందర్శించిన సుందరీమణులు

**(మొదటి పేజీ తరువాయి..)**



జయవీర్ రెడ్డి, బాలు నాయక్, బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఎల్ సి శంకర్ నాయక్, ఉన్నారు, సుందరి మనల సందర్శన కొరకు తెలంగాణ పోలీస్ శాఖ 2000 పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది, ముందుగా సుందరీమణుల బృందం నాగార్జున సాగర్ విజయ విహార్ లో ఫోటోలు దిగారు, అనంతరం బుద్ధ వనాన్ని సందర్శించి బుద్ధుడి పాదాలకు పూలతో పూజలు చేసి మహా స్థూపంలో జ్యోతులు వెలిగించి ధ్యానం లో పాల్గొన్నారు, మహాస్థూపం వద్ద ప్రపంచ సుందరీమణులకు లంబాడా కళాకారులు లంబాడా నృత్యంతో ఘన స్వాగతం పలికారు, బుద్ధవనం ప్రాముఖ్యత, బుద్ధుడి జననం నుండి నిర్యాణం వరకు జరిగిన సంఘటనలు ఆర్కియాలజిస్ట్ శివనాగిరెడ్డి వివరించారు. అనంతరం జాతకవనంలో బుద్ధ చరితం పై కళాకారులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు, ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి, బుద్ధవనం, నాగార్జున సాగర్ ప్రాముఖ్యత ను, తెలంగాణ గొప్పతనాన్ని సుందరి మనులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐఏఎస్ అధికారి లక్ష్మి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఏ ఎస్ పి లు రమేష్, మోనిక, మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు, ఆర్ డి వోలు, జిల్లా అధికారులు, హాజరయ్యారు, నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్, ఎస్సై సంపత్గౌడ్, పెద్దవూర ఎస్సై వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బ్యాన్ ఉన్నప్పడే బదిలీ చేస్తారా

**(మొదటి పేజీ తరువాయి..)**

కలెక్టర్ ద్వారా ప్రభుత్వం నుంచి ప్రత్యేక జిఓ తెప్పించుకోవాలని, అప్పటి వరకు మరో మార్గం లేదంటూ నిర్మోహమాటంగా తేల్చి చెప్పడంతో నెలల తరబడి నుంచి వేతనాలను పొందలేని రెవిన్యూ ఉద్యోగులు తీవ్ర గందరగోళానికి గురయ్యారు. ప్రత్యేక జిఓ ఉత్తర్వులు తెచ్చేంత వరకు తాము వేతనాల బిల్లులను ఆమోదించలేమని, ఇంతకు మించి తమ శాఖ నుంచి ఎటువంటి సహాయం అందించలేమని సదరు ఉద్యోగిణి ఖరాకండిగా తేల్చి చెబుతుండటంతో బదిలీ అయిన ఉద్యోగులు తాము ఏమి తప్పు చేశామని మధన పడటంతో పాటు అస్సలు జీతం వస్తుందా.. రాదా అనే సందేహంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఉన్నతాధికారులు చేసిన తప్పిదాలకు తాము ఎందుకు బలి కావాలని తీవ్ర ఆక్రోశనలు, ఆవేధనను వెలుబుచ్చుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే రామన్నపేట, మోటకొండూరు మండలాల్లో పనిచేస్తే డిప్యూటీ తహశీల్దార్లు ఎం.సురేష్, ఎ.శివగణేష్కుమార్తో పాటు భువనగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐగా పనిచేసే కదారి శ్రీనివాస్రెడ్డిలను కలెక్టరేట్ కార్యాలయంలోని ఎస్డిసి యూనిట్-1కు పరిపాలన సౌలభ్యంలో భాగంగా జిల్లా కలెక్టర్ బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నెలల తరబడి ఎస్డిసి అధికారుల పర్యవేక్షణలో విధులు నిర్వహిస్తున్నా సదరు ఉద్యోగులకు వేతనాలను చెల్లించాలని సంబంధిత శాఖలోని డ్రాయింగ్ అధికారి పే అండ్ ఎకౌంట్స్ శాఖ అధికారులకు నివేధికలు అందించారు. నెలలు గడిచిపోతున్నా వేతనాలను చెల్లింపు ఫైల్ అడుగున పడుతుందే తప్పా జీతాల సమస్యలు మాత్రం తీరలేదు. ఇదేమిటని బాదిత ఉద్యోగులు సదరు అధికారిని ప్రశ్నిస్తే మీ బదిలీ ప్రక్రియ జరుగడమే పెద్ద తప్పు.., అలాంటిది నిబంధనలకు విరుద్దంగా వేతనాలు మంజూరు చేయాలంటే మా నిబంధనలను ఒప్పుకోవంటూ తేల్చి చెప్పడంతో పాటు మీరు ఎక్కడా ఫిర్యాదు చేసినా తాము ఏమి చేయలేమంటూ తేల్చిచెప్పడంతో రాష్ట్ర స్థాయి అధికారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించింది. వాస్తవంగా బకాయి వేతనాలను చెల్లింపులు జిల్లా ట్రెజరరీ శాఖకు ఎటువంటి సంబంధం లేదని, వారి బిల్లులు పూర్తిగా అసిస్టెంట్ పే అండ్ ఎకౌంట్స్ విభాగమే చెల్లిస్తుందని జిల్లా ట్రెజరరీ అధికారులు స్పష్టమైన సమాచారం తెలిపారు. జిల్లా కలెక్టర్ బదిలీ చేసిన ఉత్తర్వులను తప్పు పడుతూ జీఓ 87కు విరుద్దంగా ఇతర శాఖల కార్యాలయాల్లో చేరారని, ఇందుకు సంబంధించి ప్రభుత్వమే ప్రత్యేక జిఓ తెస్తే తప్పా వేతనాల బిల్లులు చెల్లించలేమని జిల్లా పే అండ్ ఎకౌంట్స్ విభాగా శాఖ అధికారులు తేల్చి చెప్పడంతో నెలకొన్న వివాదం జిల్లా ఉన్నతాధికారులను కుదిపేస్తుంది. ఈ వ్యవహారం ఎటువైపు దారి తీస్తుందో అంతు చిక్కడం లేదు.

**పే అండ్ ఎకౌంట్స్ అధికారిణి వివరణ..**

ఇదే విషయంపై జిల్లా అసిస్టెంట్ పే అండ్ ఎకౌంట్స్ అధికారిని 'ప్రభావతవార్త జిల్లా ప్రతినిధి' నేరుగా సంప్రదించగా జిఓ 87కు విరుద్దంగా బదిలీలు జరిగాయని, సదరు ఉద్యోగుల వేతనాల చెల్లింపుకు తమ నిబంధనలను ఒప్పుకోవని, ప్రత్యేక జిఓ తెస్తే తప్పా వేతనాలను చెల్లించలేమని పేర్కొనడం గమనార్హం.

# జోరుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న బ్రిడ్జిల కాంట్రాక్టర్

*రాజాపేట, మే 13 ప్రభాతవార్త*

రాజాపేట మండలంలో బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. గతంలో అనేకమార్లు రైతులు సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ళ లింగం బృందం రెవెన్యూ పోలీసు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం కు వెళ్లి ఆందోళన చేశారు. ప్రత్యేక టిప్పర్లు జెసిబిలుతో ఇతర ప్రాంతాలకు యదేచ్ఛగా తరలించారని అడ్డుకున్న





ఫలితం లేకుండా పోయిందని ఇలాంటి కేసులు నమోదు కాలేదన్నారు. వాహనాలను అడ్డుకొని ఆందోళన చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిం దని రైతులు సిపిఐ నాయకులు ఆగ్రహిస్తున్నారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక సమస్య తలెత్తన ఉందని మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. బేగంపేట బ్రిడ్జి దగ్గర కాంట్రాక్టర్ ఇసుక తవ్వకాలు ఇష్టం వచ్చినట్టుగా ఉండడంతో బ్రిడ్జికే ప్రమాదకరంగా మారిందని బేగంపేట వాసులు చెబుతున్నారు. ఈ విషయంపై అధికారులు కూడా స్పందించడం లేదని ఆరోపిస్తున్నారు. పొట్టిమర్రి వాగు సమీపం నుండి బ్రిడ్జి నిర్మాణం కోసం తొలగించిన ఇసుకను



పక్కనే డంపు చేసి అర్ధరాత్రి దొంగ చాటుగా కాంట్రాక్టర్లు తరలించారు. లక్షల రూపాయల విలువైన ఇసుకను ఇతర ప్రాంతాలకు ఇసుకను పంపి కాంట్రాక్టర్లు సొమ్ము చేసుకున్నారు. ఈ విషయంపై సదరు కాంట్రాక్టర్లకు ఫోన్ చేయగా స్పందించలేదు అదేవిధంగా బ్రిడ్జి నిర్మాణాల వద్దకు వెళ్లగా ఎవరు అందుబాటులో లేకపోవడంతో సరైన సమాధానం లభించలేదు. ఇసుక తరలించిన కాంట్రాక్టర్ల పై కేసులు నమోదు చేసి, వాల్టా చట్టం ప్రయోగించి భారీ జరిమానా విధించాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ళ లింగం రైతులు మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దూది వెంకటాపురం ధాన్యం కొనుగోలు

# కేంద్రంలో బయటపడ్డ అక్రమాలు

- ముగ్గురు వ్యాపారస్తుల 400 క్వింటాళ్ల ధాన్యం సీజ్
- సహకార శాఖ అధికారులు, వ్యాపారస్తులపై క్రిమినల్ కేసులు నమోదు
- ఏఈఓ సస్పెండ్
- సెంటర్ ఇన్చార్జి విధుల నుంచి తొలగింపు
- పునరావృతం కాకుండా చూడాలి ఆర్డీఓ కృష్ణారెడ్డి

*రాజాపేట, మే 13 ప్రభాతవార్త*

రైతుల నుండి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి ఐకెపి కేంద్రంలోనే అట్టి 400 క్వింటాల ధాన్యం రాశులను గిట్టుబాటు ధరకు ముగ్గురు వ్యాపారస్తులు విక్రయించేందుకు చేసిన యత్నం బెడిసి కొట్టి, బట్టబయలు అయిన సంఘటన రాజపేట మండలం దూది వెంకటాపురం లో జరిగింది. భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి మంగళవారం కేంద్రాన్ని ఈ సందర్భంగా సందర్శించారు. రాజాపేట మండలం దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రం (పీఏసీఎస్)లో ముగ్గురు ధాన్యం వ్యాపారులు/ దళారులు చెందిన 10 ధాన్యం కుప్పలను (సుమారు 400 క్వింటాళ్లు) మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. నక్కీర్తి కనకరత్నం,నక్కీర్తి లక్ష్మి ?,, వస్పరి మహేష్



వ్యాపారస్తులకు చెందినవిగా విచారణలో తేలింది.దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రంను రెవెన్యూ, వ్యవసాయం, సహకార, పౌర సరఫరాల బృందం విచారణ చేపట్టగా ఈ విషయం బహిర్గతమైంది. సదరు ముగ్గురు వ్యాపారులు అమాయకులైన చిన్న, సన్నకారు రైతులనుండి తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసి పీపీసీ కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముచు అక్రమ లాభాలను పొందుచున్నారని నమ్మదగిన సమాచారం రావడంతో, అక్కడి రైతుల నువిచారణ చేసి వ్యాపారుల /దళారుల ధాన్యమును స్వాధీనం చేసుకున్నారు. అట్టి ధాన్యాన్ని సమీప మిల్లర్ కు భద్రపరిచేందుకు అందజేశారు. అతి ముగ్గురు వ్యక్తులను ధాన్యం వ్యాపారులు/దళారులుగా గ్రామంలోని ప్రతి ఒక్కరు అంగీకరించి ధృవీకరించారు. ఈ సీజన్లో ఆ ముగ్గురు వ్యాపారులు 400 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని దూది వెంకటపూర్ కొనుగోలు కేంద్రంలో విక్రయించారని విచారణలో బయటపడింది.దీంతో సహకార శాఖ అధికారులు, ముగ్గురు వ్యాపారులపై క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ విషయమై అధికారిక చర్యలలో భాగంగా ఏఈవో ని సస్పెండ్ చేశారు, దూది వెంకటపూర్ పిఏసిఎస్ సెంటర్ ఇంచార్జ్ ను విధులనుండి తొలగించినట్లు ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు. ఈ ఘటన తో జిల్లాలోని అందరు అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అప్రమత్తం చేస్తు, కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యాపారులపై నిఘా ఉంచాలని ప్రత్యేకంగా ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇంద్రాకర్ అనిత, ఏవో పద్మజ, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు

## మొదటి సెమ్ ఫలితాలు విడుదల

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 13*

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలలో నిర్వహించిన పిజి మొదటి సెమిస్టర్ ఫలితాలను మంగళవారం విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు.ఎంఎస్సీ - మ్యాథ్స్, బయోకెమిస్ట్రీ,బయోటెక్నాలజీ,బోటనీ, కెమిస్ట్రీ, ఎకనామిక్స్,జియాలజీ,హిస్టరీ అండ్ టూరిజం, ఎంకాం- ఫిజిక్స్,పొలిటికల్ సైన్స్,సైకాలజీ,జువాలజీ సబ్జెక్టుల ఫలితాలను యునివర్సిటీ వెబ్సైట్లో ఉంచినట్లు సీఓఈ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.




## జావా ఫౌండేషన్‌పై శిక్షణా కార్యక్రమం

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 13*

తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ ట్రైనింగ్స్ (టాస్క్), ఐటఈ అండ్ సి డిపార్ట్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ పూర్తి చేసిన వారికి ఈ నెల 19 నుండి 21 వరకు 3 రోజుల జావా ఫౌండేషన్ నల్లగొండ పట్టణంలోని ఐటి టవర్స్ లో నిహించనున్నట్లు కోర్సు కోఆర్డినేటర్లు జి.సుధీర్ క్లస్టర్ మేనేజర్ 9849909553, ఎ.ఉదయ్ కిరణ్ రెడ్డి 9490609318లందు సంప్రదించాలని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## నకిలీ బంగారం విషయంలో కేసు నమోదు




*మేళ్లచెరువు మే 13 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో ఇరిగెల శంభిరెడ్డి అనే వ్యక్తికి గత కొంతకాలం నుంచి హిందుపురంకు చెందిన ఇద్దరు వ్యక్తులు మేళ్లచెరువులో పరిచయమయ్యారు. ఆ పరిచయం వల్ల మొదటిసారిగా తక్కువ ధరకు బంగారం ఇస్తాము రమ్మనమని హిందుపురం నుంచి ఫోన్ చేయగా వెళ్లి బంగారం తెచ్చుకున్నాడు. మరల ఇటీవల హిందుపురం నుంచి ఫోన్ చేసి ఇంకా బంగారం ఉంది తక్కువ ధరలో ఇస్తాము, కావాలంటే రమ్మనమని వారు చెప్పగా మరల వెళ్లి రూ.3 లక్షలు ఇచ్చి బంగారం తెచ్చుకున్నాడు. అట్టి బంగారం నకిలీ బంగారం అని తెలియగా మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో శంభిరెడ్డి లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చాడు. శంభిరెడ్డి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పరమేష్ తెలిపారు.

## వీధి కుక్కల దాడిలో లేగ దూడ మృతి

*ఆలేరు మే 13 ప్రభాతవార్త*



ఆలేరు మండల కేంద్రంలోని సోమరాజు బావి వద్ద గల ఓ రైతుకు సంబంధించిన వ్యవసాయ భూమి వద్ద మంగళవారం ఉదయం 5:30 నిమిషాలకు లేగ దూడ పై విధి కుక్కలు దాడి చేసి క్రూరంగా చంపిన ఘటన చోటుచేసుకుంది.ఇట్టి విధి కుక్కలు దారి వెంబడి వెళ్ళే మనుషులను కరుస్తున్నాయి,పాడి పశువులను అతి దారుణంగా కరిచి చంపుతున్నాయి,అయిన కూడా సంబంధింత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తున్నారు.సంబంధిత అధికారులు వెంటనే చొరవ తీసుకొని విధి కుక్కలను హతమార్చాలని ప్రజలు, రైతులు అధికారులను కోరుకుంటున్నారు.

## అక్రమంగా పైపులైన్ వేయడంపై పోలీసులకు ఫిర్యాదు

*చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో తమ వ్యవసాయ భూముల్లో



నుంచి దివీస్ కంపెనీ అక్రమంగా, దౌర్జన్యంగా పైపులైన్ వేసుకోవడంపై సదరు రైతులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నేలపట్ల రెవిన్యూ గ్రామంలోని సర్వే నెం. 83/ఆ2, 86ఈ1, 86ఈ1, 89,90,91ల్లలో చౌటుప్పల్‌కు చెందిన తడక నర్సింహా, తడక పద్మరుషి, తడక రమాదేవి, తడక అంబూషిలకు చెందిన భూముల్లో నుంచి దివీస్ కంపనీ ఉద్యోగులు శివప్రసాద్, సుధాకర్, కాంట్రాక్టర్ రవితేజలు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సోమవారం రాత్రి జెసిబి సహాయంతో పైపులైన్ వేస్తూ రోడ్డు వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు పాల్పడిన బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసలకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

*మునగాల మే 13 ప్రభాతవార్త*



రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవేసవి కాలం లో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందనీ వ్యవసాయ పొలాల దగ్గర ఉన్న మోటార్లను ఇతర పరికరాలను తీసుకుని ఇంటిలో భద్రపరుచుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో ట్రాన్స్ఫార్మర్ల చోరీలు జరుగుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే కల్లాలు ఆయన వరికోయలకు రైతులు నిప్పు పెట్టవద్దని, నిప్పు పెట్టడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలియజేశారు. పశు పెంపకదారులు మేతకు పశువులను వదిలిపెట్టడం వల్ల అవి దొంగలించబడే అవకాశం ఉందని, ఈ పశువులు మేతకు వచ్చి జాతీయ రహదారి పై కి వెళ్ళటంతో పలు ప్రమాదాలు గురవుతున్నాయి అన్నారు. వీటితోపాటు జాతీయ రహదారిపై ప్రయాణికులకు కూడా ఇబ్బందిగా మారి రహదారిపై భారీగా ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. రైతులు పశు పెంపకదారులు అప్రమత్తతో ఉండి సహకరించాలన్నారు.

## దంతేల వాగు భూముల ఆక్రమిస్తే చర్యలు
## నీటిపారుదల శాఖ డిఈ ఆనంద్



*మునగాల మే 13 ప్రభాతవార్త*

తాడ్వాయి గ్రామ శివారులో దంతల వాగు భూములను ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ డిఈ ఆనంద్ తెలిపారు, మంగళవారం మండల పరిధిలోని తాడువాయి గ్రామ శివారులోని దంతేలా వాగు పరిసరాలను ఆయన స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వాగు పరిసరాలలో మట్టితోలకం చేపట్టి ఆక్రమణకు ప్రయత్నించినట్లు తమకు ఫిర్యాదు రావడంతో రాము నేడు వాగు పరిసరాలను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. వాగును ఆక్రమించి మట్టి తోలకం చేపట్టిన రైతుని తక్షణమే మట్టిని తొలగించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఇ లు శ్రీనివాస్, వినయ్, ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ ను సస్పెండ్ చేసిన ఆర్డిఓ

*అనంతగిరి మే 13 ప్రభాత వార్త:*

మండలం పరిధిలోని ఖానాపురం గ్రామంలో రేషన్ డీలర్ కుటుంబంలో మరణించిన వ్యక్తుల పేర్లపై రేషన్ బియ్యం స్వాహా చేస్తున్నాడని సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు రేషన్ డీలర్ శ్రీనును మంగళవారం కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ సస్పెండ్ చేయడం జరిగిందనీ అనంతగిరి మండల తహసిల్దార్ హిమబిందు ఒక ప్రకటనలో తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా చనిపోయిన వ్యక్తుల పేర్లతో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు రికార్డులో నమోదు చేసి బియ్యాన్ని లబ్ధిదారులకు అందించడం లేదని గ్రామంలోని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న రేషన్ దుకాణాలలో కూడా ఇదే తరహా అవకతవకలు జరుగుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ప్రజా పంపిణీ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

## గిగ్ వర్కర్స్ సంక్షేమం కోసం కృషి

*భూపాలపల్లి, మే 13, ప్రభాతవార్త*

గిగ్ (ప్లాట్‌ఫాం) వర్కర్ల సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. గిగ్ వర్కర్ల సమస్యల విషయం జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. గిగ్ వర్కర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక బిల్లును త్వరలోనే రూపొందించనుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సమయంలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై ఇప్పటికే ప్రకటన చేసినట్లు కూడా ఆయన తెలిపారు.

## కొనసాగుతున్న రహదారి విస్తరణ పనులు

*నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:*

మండలంలోని కాగిత రామచంద్రపురం నుండి బరాకత్ గూడెం వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. వాహనాల రద్దీ పెరగడంతో సింగిల్ రహదారిపై ప్రయాణించాలంటే ఇబ్బందికరంగా మారింది. దీంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రహదారి విస్తరణకునిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. కొద్దిరోజులుగా విస్తరణ పనులు వేగవంతమయ్యాయి. నిత్యం ఈ రహదారి గుండా మండలంలోని వివిధ గ్రామాలకు అదేవిధంగా ఖమ్మం జిల్లాలోని పలు గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. సింగిల్ రహదారి కావడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ప్రస్తుత రహదారి విస్తరణ పనులు కొనసాగుతుండడంతో కొద్దిరోజుల్లో ఇబ్బందులు తొలగనున్నాయి. విస్తరణ పనుల్లో భాగంగా అడ్డుగా ఉన్న చెట్లను, గృహాలను తొలగిస్తున్నారు. రామచంద్రాపురం గ్రామంలో రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న వాటిని తొలగిస్తూ పనులు వేగవంతం చేస్తున్నారు. మునగాల, నడిగూడెం మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఖమ్మం ఈ రహదారి గుండా వెళ్లి వస్తుంటారు. దీంతో వాహనాల రద్దీ పెరిగింది. సాధ్యమైనంత తొందరలో విస్తరణ ప నులు పూర్తిగా వించనున్నారు. ప్రజల ఇబ్బందులు తొలగనున్నాయి.

## సౌకర్యాల కల్పనలో విఫలం

*నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం పోచంపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వడదెబ్బకు గురైన గిరిజన రైతు గుగులోతు కిషన్ అకాల మరణానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో కనీస సదుపాయాలు, సౌకర్యాలు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు వంటి కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాట్లు చేయడంలో అధికారులు పూర్తి నిరక్ష ్యం వహిస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్ళలో తీవ్ర జాప్యం జరుగుతున్న దనడానికి వడ దెబ్బకు గురైన కిషన్ మరణమే నిదర్శనమని చెప్పారు. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయక పోవడంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు రోజుల తరబడి మండే ఎండల్లో పడిగాపులు కాయాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేసారు. కిషన్ అకాల మరణానికి స్పందించి సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే కొనుగోలు కేంద్రాల్లో పేరుకు పోయిన ధాన్యం నిల్వలను కొనుగోలు చేయాలని, కిషన్ కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేసారు. లేనిపక్షంలో రైతుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

## సిసి రోడ్డు ధ్వంసం చేసిన అక్రమదారుడు

### నోటీసులు అందజేసిన కార్యదర్శిపై వాదనకు దిగిన వైనం

*అనంతగిరి ప్రభాత వార్త :*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల మౌలిక వసతుల కల్పనలో భాగంగా లక్షల రూపాయలు వెచ్చించి సిసి రోడ్లను నిర్మించి ప్రజలకు వసతులు కల్పిస్తుంటే మరోవైపు కబ్జాదారులు రోడ్లను ఆక్రమించి ధ్వంసం చేస్తున్నారు. వివరాలుకు వెళ్తే మండల పరిధిలోని యసంతపురం ఆవాస గ్రామమైన తెల్లబండ తండ ఐదో వార్డు లో ఐదు లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రోడ్డును ఆక్రమించి రోడ్డుని ధ్వంసం చేసి ప్రహరీ గోడ కట్టేందుకు పనులు చేపట్టాడు. ఇట్టి విషయంపై స్థానికులు సదురు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కార్యదర్శి కి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామ కార్యదర్శి రోడ్డుని ఆక్రమించి ధ్వంసం చేసిన వ్యక్తికి నోటీసులు అందజేశారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడమే కాక నోటీసులు అందజేసినందుకు కార్యదర్శిపైన కబ్జాదారుడు వాదనకు దిగినట్లు సమాచారం. నిత్యం ప్రజలు సంచరించే రోడ్డుని ఆక్రమించి ప్రహరీ గోడ కట్టడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం పట్ల ఉన్నత అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## విద్యుత్ అంతరాయం

*అనంతగిరి మే 13 ప్రభాత వార్త:*

మండల పరిధిలోని చనుపల్లి, త్రిపురవరం పాలవరం, పాలవరం తండా గ్రామాలకువిద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ సీతారాం ప్రకటన ద్వారా తెలిపారు. చనుపల్లి సబ్ స్టేషన్ లో అత్యవసర మరమ్మత్తుల కారణంగా బుధవారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అన్నారు. మరమ్మతుల అనంతరం విద్యుత్ సరఫరా కొనసాగుతుందని రైతులు, వ్యాపారస్తులు, ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.




## వైభవంగా శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



*చిలుకూరు మే 13 ప్రభాతవార్త*

చ్తిలుకూరు మండలంలోని రామాపురం( కట్ట కమ్మ గూడెం) గ్రామంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం సోమవారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది కె కె జి క్రీడ సంస్కృతిగా కమిటీ ఆధ్వర్యంలో డ్యాన్సు బేబీ డ్యాన్స్ మరియు ఇన్విటేషన్ కాబట్టి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం అన్న ప్రసాద వితరణ గావించారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పాయలి కోటేశ్వరరావు వేమూరి నరసింహారావు ఇరుకుర్తి వెంకటరమణాచారి వేమూరి శ్రీనివాసరావు రాయబారపు వెంకటేశ్వరరావు హస్నా నిగిడాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసికి ప్రొఫెసర్ గా పదోన్నతి



*నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:*

మండలం రామాపురం గ్రామానికి చెందిన డాక్టర్ వాస ప్రభాకర్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి లభించింది. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ లో అసోసియేటు ప్రొఫెసర్ గా ప్రస్తుత విధులు నిర్వహిస్తున్న డాక్టర్ వాసా ప్రభాకర్ కు ప్రొఫెసర్ గా పదోన్నతి కల్పిస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ కళాశాలల విద్యా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. 25 సంవత్సరాల బోధన అనుభవం కలిగిన, కామర్స్ విభాగ అధిపతిగా, డిగ్రీ ఆన్లైన్ దోస్త్ డిగ్రీ ప్రవేశాల ప్రత్యేక సెంటర్ కోఆర్డినేటర్ గా గత నాలుగు సంవత్సరాలుగా సేవలు అందించారు. ఖైరతాబాద్ కళాశాల పరీక్షల విభాగ సహా అధిపతిగా అంతర్ విద్యారంగ కృషికి గుర్తింపుగా ప్రొఫెసర్ పదోన్నతి లభించింది. ప్రొఫెసర్ గా పదోన్నతి పొందిన డాక్టర్ వాస ప్రభాకర్ కు , ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు , గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మరిన్ని పదోన్నతులు పొందాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులకు ఉన్నతమైన సేవలు అందించాలన్నారు.

## కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరించాలి

*నడిగూడెం, మే 13, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీలలో కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న కార్మికుల సర్వీస్ను క్రమబద్ధీకరించాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్నప్పటికీ క్రమబద్ధీకరించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వేతనాలను నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వయసు మీద పడుతున్నప్పటికీ సర్వీసు క్రమబద్ధీకరణ కాకపోవడంతో ఆందోళన చెందుతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామపంచాయతీలలో పనిచేసే కార్మికుల వేతనాలను కూడా పెంచాల న్నారు. నెలకు 8500 రూపాయలు ఇస్తుండడంతో సరిపోక కుటుంబాలు గడ వక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు.. పారిశుధ్య కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలన్నారు. ప్రభుత్వము కార్మికుల సమస్యలపరిష్కారంలో నిరక్ష ్యం

## స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త:*



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక స్థానాలు గెలిచి సత్తా చాటాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం బిజెపి మండల అధ్యక్షుడు భువనగిరి సదానందం గౌడ్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, అత్యధిక స్థానాలు గెలిచే వరకు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ ఇంజమూరి ప్రభాకర్, సీనియర్ నాయకులు ఎంజాల బలరాం, కొలను లక్ష్మారెడ్డి, పసులాది రామచందర్, గూడూరు శ్రీనివాసరెడ్డి, కాసుల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి


*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త:*



ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు సుధాకర్, యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ యాదమ్మ, జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం ఈశ్వర్ కోరారు. త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లను మార్చి అమలకు సిద్ధమవుతున్న బిజెపి ప్రభుత్వ వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ ఉద్యోగులందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మంద యాదగిరి, నాంపల్లి భాస్కర్, ఆండాలు, నరసమ్మ, రాజు, బాలరాజు, పూజ, శోభ, లక్షి ్మ, గోవిందు, బాల నర్సు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గేదె మృతి

*భువనగిరి రూరల్ మే 13 ప్రభాతవార్త :*



విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. తుక్కాపురం గ్రామ ానికి చెందిన రాసాల రమేష్ తన గేదెలను అతనికున్న వ్యవసాయ భూమిలో మేత మేపుతుండగా పక్కనే ఉన్న మేకల హర్షవర్ధన్ వ్యవసాయ భూమిలోకి వెళ్లడంతో భూమి చుట్టూ ఏర్పాటు చేసిన ఫినిషింగ్ కు అమర్చిన కరెంట్ షాక్ తగిలి దున్నపోతు మృతి చెందగా రమేశ్ భువనగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపినారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*ఆత్మకూరు(ఎం) మే 13 ప్రభాతవార్త:*

భూభారతి చట్టం అమలులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ వి లావణ్య అన్నారు. మండలంలోని మొరిపిరాల, పల్లెపాడు గ్రామాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామాలకు సంబంధించిన భూ రికార్డులను చదివి వినిపించారు. మండలంలోని మొరిపిరాలలో 10, పల్లెపాడులో 05 దరఖాస్తులను రైతుల నుంచి స్వీకరించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సఫియోద్దీన్, ఆర్ఐ మల్లికార్జునరావు, పాండు సర్వే స్వప్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన శేషగిరిరావు

*గుండాల ,మే 13 ప్రభాతవార్త*



: గుండాల మండల తహశీల్దార్ గా ప్రస్తుతం అడ్డగూడూరు మండ లతహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న శేషగిరిరావు పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. గత కొన్ని నెలలుగా గుండాల తహశీల్దార్ లేకపోవడంతో రెవెన్యూ సమస్యలు కుప్పలు తెప్పలుగా పేర కపోతున్న విషయం పాం కులకు విధితమే. సవ ర్థవంతమైన అధికారి కోసం జిల్లా కలెక్టర్ వేచి చూసిన ఎట్ట కేలకు అడ్డగూడూరు మండలంలోని తహశీల్దార్ శేషగిరిరావును గుండాల తాసిల్దారుగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించిన తాసిల్దారు విలేకరులతో మాట్లాడుతూ భూ సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చొరవ చూపుతామన్నారు.

## బ్రాహ్మణ పల్లిలో పశు వైద్య శిబిరం

*గుండాల, మే 13 ప్రభాతవార్త*



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాకూబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్ లో వచ్చే వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించుకొని ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారుగా 246 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో వి. ఏ రాజు , గోపాలమిత్రలు వంగూరి గోవింద్ యాదవ్ ,కిష్టయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమించాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాల్ రాజు**

*భువనగిరి రూరల్ మే 13 ప్రభాతవార్త*




:కార్మికుల శ్రమను దోచుకోవడానికే కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను తీసుకోవచ్చిందని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. బాల్ రాజు ఆరోపించారు. మంగళవారం ఏఐటీయూసీ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం విశ్రాంతి ఉద్యోగుల భవనంలో పిల్లి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని, కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అసంఘటితరంగ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ రంగ సంస్థల్లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఉపసంహరించుకోవాలని అన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ఫ్రీ బస్సుతో ఉపాధి కోల్పోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోని డిమాండ్ చేశారు. కార్మికప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ట సవరణలు ఉపసంహరించుకోవాలనీమే20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు బోలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్, ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.




## యువకులు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

*రామన్నపేట, మే13 ప్రభాతవార్త*



యువకులు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని గరికే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గరిక సత్యనారాయణ పిలుపునిచ్చారు. సత్యనారాయణ తల్లిదండ్రులైన గరిక లక్ష్మమ్మ బుచ్చమ్మ వారి కుమారుడు గరిక యాదగిరి స్వరకార్థం ఏర్పాటు చేసిన గరిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంటును మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు యువతకు శారీరక ధారుధ్యానికి, అలాగే మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని, యువత క్రీడల పట్ల దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నాజర్, బొడ్డు సురేందర్రావు, ఎండి జమీరుద్దీన్ ,కోట సుధాకర్ ,ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయుడు పెదబోయినమనణి ,వనం చంద్రశేఖర్ ,కొమ్ము రామస్వామి ,గోదాసు ప్రవీణ్ ,కొమ్ము శేఖర్ ,బుర్రి రవీందర్, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి ,పండుగ శివరంజని ,లవణం సాయి, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మీర్జా మజీద్ బేగ్, జింకల ప్రసాద్, ప్రవీణ్ ,ప్రకాష్ క్రీడాకారులు పాల్గొన్నారు

## బాధితులను ఆదుకోవాలి

*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త:*



మండలంలోని అన్నం పట్ల గ్రామంలో ఇటీవల ఇల్లు కూలి గాయపడిన కుటుంబాన్ని మంగళవారం బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కసగొని కొండేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు పుట్ట నవీన్ కుమార్, దేవరుప్పల శ్రీధర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వంశీ గౌడ్, ఉపాధ్యక్షుడు ప్రదీప్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల వెంకటేష్, బూత్ అధ్యక్షుడు మర్రి మహేష్, నాయకులు కసగోని శంకర్, మర్రి నరేష్, సురేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన వైద్య సేవలందించాలి

*బీబీనగర్, మే 13 ప్రభాతవార్త*

:మండలంలోని కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి సుహాసిని మంగళవారం సందర్శించారు. టీబీ పాజిటివ్ కేసుల సంపర్కులకు 15 మందికి సివై టిబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సుహాసిని మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి. ఆర్ శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది మనీషా, శాంతి, విజయశ్రీ, కవిత, వెంకట్ రమణారెడ్డి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. .



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఓంకారం



*చండూరు రూరల్,13మే,ప్రభాతవార్త:*
చండూరు వాకర్స్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ కుమారుడు డా.రవితేజ,హేమలత వివాహం జరుగగా,వివాహ వేడుకలకు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం టిడిపి నాయకులు అబ్బనబోయిన అంజయ్యయాదవ్,తుమ్మలపల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ బోయపల్లి రాములు,కర్నాటి వెంకటేశం,బొడ్డు ముత్తయ్య,బుషిపాక శంకర్, పున్న సైదులు,బొమ్మగాని కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: శంకర్ నాయక్



*చండూరు రూరల్,13మే,ప్రభాతవార్త:*
పార్టీ బలోపేతానికి కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ అన్నారు.మంగళవారం నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్,నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పార్టీని బలోపేతం చేసే దిశగా బూత్‌కమిటీ నుండి గ్రామ,మండల స్థాయి,మున్సిపాలిటీ, నియోజకవర్గస్థాయి కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలకు,నాయకులకు సూచించారు.గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకుంటేనే సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని అన్నారు. ప్రతి కార్యకర్తకు మనోధైర్యాన్ని ఇచ్చే దిశగా పని చేసుకుంటూ ఉంటూ ఉంటే అటు పార్టీకి,ఇటు నాయకులకు భరోసాగా ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గ పార్టీ మండలాల అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు,ముఖ్య కార్యకర్తలు,చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం,చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



*చండూరు,13మే,ప్రభాతవార్త:*
కార్యిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని,ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని ఈనెల 20న కార్మిక సంఘాలు,స్వతంత్ర ఫెడరేషన్‌లఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో హమాలీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెరిపోతుల ధనుంజయ పిలుపునిచ్చారు. మంగళవారం చండూరులో సార్వత్రిక సమ్మె పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా వివిద రంగాల్లో పని చేస్తున్న సుమారు 7లక్షలమంది హమాలీ కార్మికులు ఉన్నారని,వారికి ప్రమాదబీమా,ఈఎస్ఐ,బోనస్,ఆరోగ్య బీమా,సామాజిక భద్రత,పెన్షన్ వంటివి కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి,నాలుగు లేబర్ కోడ్‌లను ఆమోదింపజేస్తుందని ఆరోపించారు.కార్మికులకు సంక్షేమ బోర్డు ,తదితర పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా సంఘటితంగా పోరాటాలకు సిద్దం కావాలని,మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య,రైతుసంఘం నాయకులు బల్లెం స్వామి,ఈరటి వెంకటయ్య, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సాయం కృష్ణయ్య, శేఖర్,నాగేష్, నాగరాజు, చిరంజీవి,ఆకాషి,లింగస్వామి, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి



*చండూరు రూరల్,13మే,ప్రభాతవార్త:*
చండూరు వాకర్స్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ కుమారుడు డా.రవితేజ,హేమలత వివాహం సందర్భంగా వివాహ వేడుకలకు చండూరు మండల మాజీ ఎంపిపి తోకల వెంకన్న హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట రామస్వామి, వెంకన్న,దోనిపాముల మాజీ తిప్పర్తి దేవేందర్,ఇరిగి రామన్న,బొడ్డు సతీష్, బొమ్మకంటి సైదులు,ఇరిగి గురునాథం,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీను మృతి బాధాకరం



*చింతపల్లి,13మే,ప్రభాతవార్త:*
చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన మల్లిగారి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని తెలంగాణ రాష్ట్ర పునరుద్దరణీయ ఇంధనవనరుల అభివృద్ధి సంస్థ నల్లగొండజిల్లా మేనేజర్ మర్రు పాండురంగారావు మంగళవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారికి 25కిలోల బియ్యం,వెయ్యి రూపాయమల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.గ్రామంలో ఎవరు చనిపోయినా వారి కుటుంబానికి ఇదేవిదంగా ఆర్థిక సహాయం అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు మర్రు పాండురంగారావు.ఈ కార్యక్రమంలో సందే లక్ష్మయ్య,పల్లెటి నర్సింహ,మల్లిగారి యాదయ్య,కాయితి శ్రీనివాస్ రెడ్డి,రొడ్డ శ్రీను,మల్లిగారి రామలింగం,గ్రామప్రజలు, పాల్గొన్నారు.

## అపూర్వమైన పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 13*
పాతిక సంవత్సరాల తమ స్నేహాన్ని జ్ఞాపకం చేసుకుంటూ 1999-2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న మండలంలోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళణాన్ని మంగళవారం గ్రామంలోని సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్‌లో ఆనందోత్సాహాలతో నిర్వహించారు.ఆనాటి మధురస్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ ఉపాధ్యాయులు చెప్పిన మంచి మాటలను, బోధనలను స్మృతికి తెచ్చుకున్నారు.ఎక్కడెక్కడో స్థిరపడిన విద్యార్థులందరూ ఒకచోట కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. సాయంత్రం వరకు చిన్నపిల్లల్లాగా ఆటపాటలతో గడిపి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు ఏళ్ల కృష్ణారెడ్డి,విఠలాచారి, దొడ్డి యాదయ్య, రాధారపు బిక్షపతి, బొల్లా వెంకట్ నారాయణ, ఆదిమల్ల వెంకటరాజు, నవీన్ ,బిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావు

*నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:*
రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమీషనర్ లు గా నలుగురిని సోమవారం నియమించింది. వీరిలో ఖమ్మం నగరానికి చెందిన పాండురంగ వెంకట శ్రీనివాసరావు (పీవీ శ్రీనివాసరావు) ఒకరు కావడం విశేషం. ఖమ్మం నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వరకు పివి శ్రీనివాసరావు చదువుకున్నారు.సిద్ధారెడ్డి కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. ఆతరువాత న్యాయవిద్యను మధ్యలో ఆపివేసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు ) విద్యార్థి ఉద్యమంలో పూర్తిస్థాయి నాయకుడిగా పని చేశారు.అనంతరం టీవీ9, టీ న్యూస్ , బిగ్ టీవీలో పనిచేశారు. పీవి నియామకం పట్ల నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు అత్తులూరి హనుమంతరావు. అధ్యక్షుడు దేగల వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి బైరం ప్రసాదరావు, మెల్లచేరువు వెంకటేశ్వర్లు హర్షం ప్రకటించారు.




## టీయుడబ్ల్యూజె మండల కమిటీ నియామకం



*మునుగోడు మే 13 ప్రభాత వార్త*
తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజె) 143 నల్గొండ జిల్లా అధ్యక్షులు గుండెగోనీ జయశంకర్ గౌడ్ ఆదేశాల మేరకు మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జీడిమడ్ల బాబు, ప్రధాన కార్యదర్శి నెల్లికంటి శంకర్ ఆధ్వర్యంలో పూర్తి మండల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఉపాధ్యక్షులుగా దుబ్బ విజయభాస్కర్‌ను, కార్యదర్శిగా రెడ్డి మల్ల వెంకటేష్‌ను , కోశాధికారిగా జిట్టగోని వెంకటేష్‌ను నియమించారు. అదేవిధంగా బేరి రవీందర్, దుబ్బ అనిల్, ఐయితరాజు సత్యం లను కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్షులు గుండెగోనీ జయశంకర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గాలంక గురుపాదం,జిల్లా ఉపాధ్యక్షులు పోలగొని లక్ష్మీ ్రకాంత్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోడి రాములు తమ నియామకానికి సహకరించినందున ధన్యవాదాలు తెలుపుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పరామర్శ



*మునుగోడు మే 13 ప్రభాత వార్త*
మునుగోడు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి ఇటీవల మోకాలి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మంగళవారం మండల కేంద్రంలోని చెన్నారెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు, నాయకులు ముచ్చపోతుల శ్రీనివాస్, జంగిలి నాగరాజు పాల్గొన్నారు.

## 15వ తేదీ నుంచివిద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు

*చౌటుప్పల్, మే 13 ప్రభాతవార్త*
చౌటుప్పల్ మండల పరిధిలోని ఆరో తరగతి నుంచి 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు ఈ నెల 15వ తేదీ నుంచి 15 రోజుల పాటు నిర్వహించడం రుగుతుందని మండల విద్యాధికారి గురువారావు ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా శిబిరంలో యోగా, స్పోకెన్ ఇంగ్లీష్, లైఫ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్(క్యారమ్స్, చెస్) డ్రాయింగ్, లింటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణ ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉంటుందని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాల్లో ప్రవేశం కోసం చౌటుప్పల్ జెడ్పీ ఉన్నత పాఠశాల, ఫోన్ నెం. 9642119996, కొయ్యలగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల ఫోన్ నెం. 9949695447, తంగడపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఫోన్ నెం.9618190269, ప్రైమరీ స్కూల్ మల్కాపురం ఫోన్ నెం. 9032115199లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

# రైతులను ఇబ్బంది పెడితే సహించం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

*డిండి, మే 13, ప్రభాతవార్త*

అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడే మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ నిర్వాహకులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు గుండ్లపల్లి మండలం చెరుకుపల్లి,



కామేపల్లిలలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసి ధాన్యం తేమశాతాన్ని, రికార్డుల నిర్వహణను, లారీల



పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. చెరుకుపల్లిలో రెండు లారీలు ధాన్యం లోడ్ చేసి పంపించేందుకు సిద్ధంగా ఉండగా మరో లారి ఖాళీగా ఉండడానికి గమనించారు. ఈ కొనుగోలు కేంద్రంలో ఆయా తేదీల వారిగా వచ్చిన ధాన్యం నమోదు చేసిన వివరాలు, తేమ శాతం నమోదు అన్నింటిని పరిశీలించారు. ప్రతిరోజు రెండు లారీలు మిల్లులకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు స్టేజి వన్ లారీ కాంట్రాక్టర్ తో మాట్లాడి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు లారీలు పంపించాలని చెప్పారు. రైస్ మిల్లులు దగ్గర్లోనే ఉన్నందున అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా కూడా ధాన్యాన్ని పంపించాలని చెప్పారు. వర్షాన్ని దృష్టిలో ఉంచుకుని దాన్యం తడవకుండా చర్యలు



చేపట్టాలన్నారు. కామేపల్లిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రోజు ఒక లారీకి తగ్గకుండా ధాన్యాన్ని తీసుకువెళ్లాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరిష్, జిల్లా పరిసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, మండల తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, ఆర్.ఐ నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, ఏవో రెహనా, ఏ ఈ ఓ లు సాయి తేజ, విజయ, జ్యోతిలక్ష్మి త్రి, సీఈవోలు బాల్ రెడ్డి, అంతిరెడ్డి తదితరులు

## సీఎం సహాయనిధి.. పేదలకు వరం



*చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త :*

పేదలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది.. సంబంధిత పత్రాలతో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నల్లవెల్లి నర్సింహ రూ.28వేలు, బర్రె చంద్రకళ రూ. 25వేలు, ఆనగంటి సాయిలు రూ. 15వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఆయన పార్టీ శ్రేణులతో కలిసి అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం డైరెక్టర్ ఏర్పుల నరసింహ, తెల్జూరి సైదులు, నల్లవెల్లి బుగ్గయ్య, ఏర్పుల వెంకన్న, కురు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



*చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త*

:చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన దేవరకొండ సుదర్శన్ చారి ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.22వేలు విలువైన చెక్కు మంజూరయ్యాయి. ఈ చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సుందర్ యాదవ్ ఆపార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం లబ్ధిదారుడి నివాసానికి వెళ్లి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయనిధి అనారోగ్యం గురైన బాధిత కుటుంబాలకు ఎంతో ఉపశయనం కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మెట్టు వెంకటేశం యాదవ్, గంధం రాజ్ కుమార్, గురిజ యాదగిరి, దేశపాక మధు, పొలిమెర పరమేష్, గంగదేవి నరసింహ, పచ్చిపాల శంకర్, ముక్కాముల యాదయ్య, బూడిద సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాస్తూ బత్తాయి చెట్లు దగ్ధం.

*పెద్ద అడిశర్ల పల్లి,13 మే ప్రభాతవార్త*

నల్లగొండ జిల్లా, పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలోని దుగ్యాల శివారులోని గురువారం నాడు ప్రమాదవశాస్తు బత్తాయి తోటలు కాలిపోవడంతో రైతులు ఆందోళన గురైన సంఘటన చోటు చేసుకుంది. తాసిల్దార్ శ్రీనివాసరావు విషయం తెలుసుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా తాసిల్దార్ తెలిపిన వివరాల ప్రకారం పీఏ పల్లి గ్రామానికి చెందిన నారాయణదాసు శ్రీనివాస్ సర్వే నెంబర్ 409. నాలుగు సంవత్సరాల బత్తాయి చెట్లు దాదాపు 30 చెట్లు. ఏరుకొండ లింగయ్య 405. సర్వే నెంబర్ లోని దాదాపు 30 చెట్లు ఎనిమిది సంవత్సరాల బత్తాయి చెట్లు. గణపురం సంతోష్ కుమార్ 405. సర్వే నెంబర్ లోని నాలుగు సంవత్సరాలు చెట్లు ఐదు చెట్లు ప్రమాదవశాస్తూ బత్తాయి చెట్లు మంటల్లో దగ్ధమైనట్లు ఆయన తెలిపారు. గురువారం నాడు మధ్యాహ్నం సమయంలో సమీపంలోని వరి చేలలోని కొర్లు కాలుతూ కాలుతూ దగ్గరలో ఉన్నటువంటి ఈ ముగ్గురి రైతుల బత్తాయి చెట్లు ప్రమాదవశాత్తు మంటల్లో దగ్ధమైనట్లు ఆయన పేర్కొంటూ రైతులు సమయస్ఫూర్తి ప్రదర్శించి మంటలను ఆర్పటముతో పెద్ద ఎత్తున ప్రమాదాన్ని నిలుపుదల చేశారని ఆయన పేర్కొన్నారు. రైతులకు జరిగినటువంటి నష్టాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. రైతులెవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వేసవికాలంలో ఎండలు అధికంగా ఉండటంతో ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందంటూ రైతులు జాగ్రత్త వహించి ఎండల నుండి కాపాడుకునేందుకు తగిన ప్రయత్నం చేసుకోవాలని ఆయన సూచించారు.

## ఎంపీ ఈటలపై అనుచిత వ్యాఖ్యలు తగదు

*చిట్యాల రూరల్, మే 13, ప్రభాతవార్త*



:ప్రజా సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని చిట్యాల మండలం బీజేపీ అధ్యక్షుడు పీక వెంకన్న అన్నారు. ఈటెల రాజేందర్ పై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జగ్గారెడ్డి దిష్టిబొమ్మను చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పదవుల కోసం పాకులాడుతూ ప్రజల పక్షాన నిరంతరం ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల నాయకులపై అనుచిత వాఖ్యలు చేయటాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల మాజీ అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ్మాగౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషె నరేష్, బూత్ అధ్యక్షుడు సిలువేరు నర్సింహ్మా, ఈరటి సురేష్ నాయకులు ఆకుల వెంకన్న, వరికుప్పల నర్సింహ, మురాల తిరుమలేష్, మురాల లింగస్వామి, తెల్జూరి నర్సింహ, రాజు, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి అద్దాల పంపిణీ

*ప్రభాతవార్త కేతేపల్లి మే 13*



నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం రాయపురం గ్రామంలో కంటి ఆసుపత్రి ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం, అనంతరం వారు మాట్లా డుతూ. ఈ ప్రాంత ప్రజలకు ఉషోదయ లేజర్ కంటి ఆస్పత్రి వేలాది మందికి ఉచిత కంటి ఆపరేషన్లు, కంటి అద్దాలు ఇచ్చారు,సిబ్బంది యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఇన్చార్జి, డాక్టర్ సూపర్నెస్ మహేంద్ర, డాక్టర్ బందా సుమన్, ప్రణీత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,సికిందర్ ,అహ్మద్ భాష, ఉషోదయ ఎల్.వి.ప్రసాద్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న డాక్టర్ల సిబ్బంది, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, రాయపురం చర్చి ఫాదర్ మాదాను బాలస్వామి, కేతేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కంపాటి శ్రీను, శివాలయం చైర్మన్ తిరుగుడు జితేందర్. నాయకులు పాల్గొన్నారు.

## సునీతారావు పుట్టినరోజు వేడుకలు

*నకిరేకల్. ప్రభాతవార్త .మే 13*



మంగళవారం రోజు హైదరాబాద్ గాంధీ భవన్‌లో రాష్ట్ర మహి ళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అధ్యక్ష తన జరిగిన తెలంగాణ రాష్ట్ర మహి ళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటిం గ్ లో పాల్గొని అనంతరం తెలం గాణ రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు మొగిలి సునీతారావు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి గాజుల సుకన్య శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్

## విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు బహూకరణ




*ప్రభాతవార్త నకిరేకల్ మే 13*

ప్రాథమికోన్నత పాఠశాల చందంపల్లి వేసవి శిబిరంలో హాజరవుతున్న చిన్నారులకు నల్లగొండకు చెందిన రిటైర్డ్ టీచర్ నూనె జయ వెంకట నారాయణ డ్రాయింగ్ పుస్తకాలు బహుకరించారు, వేసవి సెలవుల్లో విద్యార్థులు చదువుకు దూరం కాకుండా పాఠ్యాంశాలు పునశ్చరణకు, ఆటపాటలతో సహా పాఠ్యాంశాలు నేర్పించడం సంతోషకరం అని ఈ శిబిరాన్ని ప్రోత్సహించాలని ఈ పుస్తకాలు ,బహుకరించానన్నారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనుకుంట్ల నవీన్ రెడ్డి, ఉపాధ్యాయులు ఇంద్రకంటి గోవర్ధన్ పాల్గొన్నారు,

## వడదెబ్బకు గురై వ్యక్తి మృతి

*మాడుగులపల్లి, మే 13ప్రభాత వార్త*

అధిక ఎండల తీవ్రత వలన మండలం లోని, తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపు దాసు చిన్న ముత్తయ్య (65) తన వ్యవసాయ భూమి వద్దకు ఎండలో వెళ్లి రావడం వలన, వడదెబ్బ తగిలి, అస్వస్థతకు గురై,మృతి చెందినట్లు మృతుని బంధువులు తెలిపారు. విషయం తెలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నాయకులు గడ్డం శ్యాం సుందర్ రెడ్డి జెర్రి పోతుల రాములు గౌడ్, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు తెలిపారు.

# కోర్టు ఉద్యోగాల పేరుతో రూ.10.32 లక్షలు వసూలు చేసిన జూనియర్ అడ్వకేట్ మరియు క్లర్క్ అరెస్ట్

*మే 13 ప్రభాతవార్త తిప్పర్తి*

డి.ఎస్.పి శివరాం రెడ్డి తెలిపిన వివరాల ప్రకారంగత కొంత కాలంగా నల్గొండ జిల్లా కోర్టులో "స్వీపర్" మరియు "అటెండర్" ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, కోర్టు పరిసరాలను కేంద్రంగా చేసుకుని నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నారని తెలిసి నల్లగొండ జిల్లా పోలీసు అధికారి శ్రీ శరత్ చంద్ర పవార్, ।శిళీ, గారి ఆదేశానుసారం ఇట్టి కేసును తిప్పర్తి పోలీసులు ఛేదించి, మోసగాళ్లను పట్టుకున్నారు. 31 మంది నిరుద్యోగ మహిళల నుండి రూ.10,32,000/ వసూలు చేసిన మహమ్మద్ నసిర్ మరియు గాజుల జ్యోతి !! జ్యోతి రాణి లను పట్టుబడి చేయడం జరిగింది. నిందితుల వివరాలు:తి1 మొహమ్మద్ నసీర్, తండ్రి పేరు: రఫీ, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: అడ్వకేట్ క్లర్క్, నివాసం: బీ.వ్నీ.69271/9/5, పద్మానగర్, హైదరాబాద్ రోడ్, నల్గొండ.తి2 గాజుల జ్యోతి !! జ్యోతి రాణి, భర్త పేరు: రాణా ప్రతాప్, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: మున్నూరుకాపు, వృత్తి: న్యాయవాది, నివాసం: ఓల్డ్ సిటీ, నల్గొండ. కేసు వివరాలు: తిప్పర్తి మండలం ఇండ్లూరుకు చెందిన ఏపురి హెప్సిబా అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 07.05.2025న తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడింది. విచారణలో నిందితులు అయిన తి1 మహమ్మద్ నసీర్ మరియు తి2 గాజుల జ్యోతి !! జ్యోతి రాణి అమాయక నిరుద్యోగ మహిళలకు జిల్లా కోర్టులో కాంట్రాక్ట్ స్వీపర్ మరియు అటెండర్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసపూరిత హామీలు ఇచ్చి కొంతమంది వద్ద రూ.50,000/ చొప్పున, మరికొంత మంది నుండి 20 నుండి 30 వేల రూపాయలు చొప్పున వసూలు చేసినట్లు తేలింది. విచారణలో మొత్తం 31 మంది బాధితులు నల్లగొండ, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాలకు చెందిన వారి వద్దనుండి మొత్తం రూ.10,32,000/ అక్రమంగా వసూలు చేసినట్లు తేలింది.



నమోదైన కేసుల వివరాలు:!! కేసులు: 7 (తిప్పర్తి పోలీస్ స్టేషన్ 4కేసులు, నల్గొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ 3కేసులు )!! బాధితుల సంఖ్య: 31!! మోసపూరితంగా వసూలు చేసిన డబ్బులు మొత్తం: ..10,32,000/ స్వాధీనం చేసకున్న వస్తువులు: 1.సెల్ ఫోన్ 2, 2.మోటార్ సైకిల్ 1,3.నగదు: ..10,000/ ఈ కేసును త్వరితగతిన ఛేదించిన ది। శాలిగౌరారం శ్రీ కె.కొండల్ రెడ్డి గారు, ళీ। తిప్పర్తి శ్రీ బి.సాయి ప్రశాంత్ గారు, బీది శ్రీనివాస్ రెడ్డి, శిది రాంరెడ్డి మరియు పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్.పి. శ్రీ శరత్ చంద్ర పవార్ ।శిళీ గారు ప్రత్యేకంగా అభినందించారు. యువతకు విజ్ఞప్తి: అమాయకులైన నిరుద్యోగ యువతకు "జాబ్ ఇప్పిస్తాము" అంటూ మాయ మాటలు చెప్పి డబ్బులు అడిగే వాళ్లను నమ్మి మోసపోవద్దు అని జిల్లా ఎస్.పి. శ్రీ శరత్ చంద్ర పవార్ ।శిళీ గారు కోరడం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగాలు ఎప్పుడూ ఆఫిషియల్ నోటిఫికేషన్‌ల ద్వారా, పరీక్షల ద్వారా మాత్రమే వస్తాయి. మీ నిరుద్యోగాన్ని ఆసరా చేసుకొని కొంత మంది మోసగాళ్లు వారి స్వలాభం కొరకు అవకాశంగా మలుచుకుంటున్నారు. అందువలన నిరుద్యోగ యువత అప్రమత్తంగా ఉండండి -తప్పుడు వాగ్దానాలను నమ్మి మోసపోవద్దు అన్నారు




# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిరక్ష్యం వస్తే చర్యలు తప్పవు

*అడిశర్ల పల్లి,13 మే ప్రభాతవార్త*



:ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాలుబడిన నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పదని పౌర సర ఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు .మంగళవారం నాడు ఆయన గుడిపల్లి మండలం ఘనపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలి ంచారు,ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ కొన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల లో తేమ, తాలు,ఇలా వడ్ల నాణ్యత ఎలా ఉన్నా..మిల్లు కు తరలిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని వారిని ఆక్షేపించారు.మిల్లర్లు ధాన్యం దిగుమతి చేసుకోవడం లో జాప్యం చేస్తున్నారని వచ్చిన ఫిర్యాదు వస్తున్నాయని ఆయన తెలిపారు,పి ఏ పల్లి,గుడి పల్లి లో ఉన్న చెన్న కేశవ రైస్ మిల్లు ను రఘునందన్ తనిఖీ చేశారు.ఈ రోజు వరకు ఎంత ధాన్యం స్వీకరించారు అన్న విషయం లో రికార్డుల ను పరిశీలించారు. మిల్లు కు వచ్చిన లారీలను త్వరిత గతిన దిగుమతి చేసుకోవాలని మిల్లర్ కు స్పష్టం చేశారు.

# ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, అధికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*నల్గొండ. ప్రభాతవార్త. మే 13*

మంగళవారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ వద్ద తెలంగాణ విత్తన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తన కేంద్రాన్ని ప్రారంభించి 50 శాతం సబ్సిడీ పై పచ్చిరొట్టె ఎరువుల విత్తనాల పంపిణీని ప్రారంభించారు. మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడుతూ రైత ంలు కల్తీ విత్తనాలు కొని మోసపోకుండా తెలంగాణ విత్తన సంస్థ ద్వారా పంపిణీ చేసే విత్తనాలు కొనాలని చెప్పారు. వివిధ రకాల విత్తనాలు బ్లాక్ మార్కెట్లో అమ్మకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతుల బయోమెట్రిక్ హాజరు తీసుకుని విత్తనాలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, రానున్న వ్యవసాయ సీజన్లో సన్న బియ్యం విత్తనాలు ఎక్కువగా అవసరం అవుతాయని, ఈ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని సన్న బియ్యం విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు తక్కువ ధరకు ఆశపడి నిబంధనలు లేని, నాణ్యత ప్రమాణాలు లేని విత్తనాలను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరారు. తెలంగాణ విత్తన సంస్థ జారీ చేసిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, ప్రత్యేకించి పత్తికి సంబంధించి అనుమతులు లేని లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై పత్తి విత్తనాల పాకెట్లు 901/ రూపాయలకు అమ్మడం జరుగుతున్నదని ,ఎవరైనా ఎక్కువ ధరకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే 8977751452 నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, పాకెట్



పై తయారు చేసిన తేదీ, ఎక్స్ ఫైరీ తేదీ అన్నింటిని జాగ్రత్తగా గమనించాలని ,రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలని చెప్పారు. ఎవరైనా నకిలీ విత్తనాలను అమ్మినట్లు తమ దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం 50 శాతం సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువుల విత్తనాలను మంగళవారం నుండి అమ్మడం ప్రారంభించడం జరిగిందని, మండల కేంద్రాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల ద్వారా ఈ విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు .రైతులు సంబంధిత వ్యవసాయ అధికారి ద్వారా ఆన్లైన్లో అనుమతులు తీసుకోవాలని ఆమె చెప్పారు . జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ డిసిసిబి మాజీ చైర్మన్. బొల్లా వెంకట్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు ఉన్నారు

# తేలుకుంట్ల స్వరాజ్యం మృతి చాల బాధాకరం

*పెద్ద అడిశర్ల పల్లి,13 మే ప్రభాతవార్త*



మండలం సూరపల్లి గ్రామానికి చెందిన తేలుకుంట్ల స్వరాజ్యం మృతి చాల బాధాకరం అని నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం నాడు సూరపల్లి గ్రామంలో స్వరాజ్యం కుటుంబ సభ్యులకు ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్యం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు.అయన వెంట మండల పార్టీ అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ, మద సుధాకర్ గౌడ్,ఎర్ర యాదగిరి,నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి,రాయనబోయిన శ్రీను, బీసీ సెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, వంగాల కృష్ణా రెడ్డి, గోలి గిరి, బోదిగా కృష్ణ రెడ్డి,కర్నాటి రవి,ప్రదీప్, శివ,తదితరులు ఉన్నారు.

# మిల్లర్లు ధాన్యం దించుకొనే ప్రక్రియను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

*దేవరకొండ, మే 13, ప్రభాతవార్త:*

ప్రస్తుత సీజన్ లో ప్రతి ఒక్క రైస్ మిల్లర్ ధాన్యాన్ని దించుకునే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలో ఆర్డిఓ కార్యాలయంలో ప్రస్తుత రబీ ధాన్యం పై నియోజకవర్గంలో ఉన్న రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ధాన్యాన్ని దించుకోనట్లయితే రైతులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడతాయని, అందువల్ల నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ధాన్యాన్ని మిల్లుల వద్ద దించుకోవాలని కోరారు.15 రోజుల నుండి కొనుగోలు కేంద్రాల వద్ద నుండి పెద్ద ఎత్తున ధాన్యం మిల్లులకు పంపుతున్నారని, రోజు వారి నిర్దేశించిన టార్గెట్ ప్రకారం దించుకోవాలని తెలిపారు. ప్రతి మిల్లరు రోజు కనీసం 15 లారీలైన దించుకోవాలన్నారు. ఈ విషయాన్ని తహసిల్దార్ తో పాటు, ఆర్ఐ అందరూ పర్యవేక్షి ంచాలని ఏ మిల్లరైనా ఈ విషయంలో నిరక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ సూచించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా మిల్లర్లు ప్రతిరోజు వారికి నిర్దేశించడం ప్రకారం ధాన్యాన్ని దించుకోవాలన్నారు. మిల్లర్లకు రెండు రోజుల సమయం ఇచ్చి వేచి చూస్తామని తెలిపారు. 15 రోజుల్లో దేవరకొండ ప్రాంతంలో మొత్తం ధాన్యం కొనుగోలును పూర్తిచేయాలని ఆమె చెప్పారు. ధాన్యం సేకరణలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అలాకాకుండా రైస్ మిల్లర్లు ధాన్యం దించుకోకుండా ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి కొండ మల్లెపల్లి మండలంలో చిన్న ఆడి శేర్లపల్లి, డిండి మండలంలో చెరుకుపల్లి , కామేపల్లి లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యాన్ని తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరిష్, జిల్లా పౌరసరపాల అధికారి వెంకటేశ్వర్లు, అధికారులు, రైస్ మిల్లర్ల ప్రతినిధులు వెంకన్న, జైపాల్ తదితరులు ఉన్నారు .



# వైభవంగా హనుమా చాలీసా పారాయణాలు

*మేళ్లచెరువు మే 13 ప్రభాతవార్త*

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో వేంచేసియున్న ఆంజనేయస్వామివారిసన్నిధిన, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో. ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయ ంలో మంగళవారం సందర్భంగా హనుమా చాలీసా పారాయణములు, సింధూ రంతో, వివిధ రకాల పుష్పమాలలతో అలంకరణ, తమలపాకులతో అర్చనలు, పం చామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ





భజనలు, కీర్తనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జ రిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసు దేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచారు ్యలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకరించిన వెంకన్న



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 13*

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కొరకు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త యాద వెంకన్న, ధర్మపత్ని సునీత దంపతులు వారి కుమారులు దాతలుగా ముందుకు వచ్చి ఆలయంలో ధ్వజస్తంభం, ప్రహరీగోడ నిర్మాణ పనులను తన సొంత ఖర్చుతో చేయించేందుకు ముందుకు వచ్చి పెద్ద మనసు చాటుకున్నందుకు దేవస్థానం తరపున ప్రధానార్చకులు గుండేపూడి జానకి రామశర్మ , అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయంలో యాద వెంకన్నను ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న యాద వెంకన్న కుటుంబ సభ్యులకు శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని మనసారా కోరుకున్నారు. దాతలు మరింతగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు కోరారు. కార్యక్రమంలో పసునూరి పాండురంగయ్య, దయాకర్, శ్రీనివాస్, ఇదుకుళ్ళ భిక్షమయ్య, భరత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతల గుళ్లకు విరాళం ఇచ్చిన ఎమ్మెల్యే వేముల



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 13*

నార్కట్పల్లిలోని శ్రీ శ్రీ శ్రీ మారమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ గుడి, శ్రీ శ్రీ శ్రీ కోట మైసమ్మ గుడి ఈ నాలుగు గుళ్ళ పునర్నిర్మాణం చివరి దశకు చేరుతున్న నేపధ్యంలో కొంత నిధుల ఉన్నదని , నిర్మాణపు పనులు ఆగిపోయినాయని నార్కెట్పల్లి గ్రామ పెద్దలు నకిరేకల్ శాసనసభ్యులు, వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తన వంతు సహాయంగా 2 లక్షల రూపాయలు విరాళం ఇచ్చినారు. ఆయన దాతృత్వానికి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దూదిమెట్ల సత్తయ్య, ఐతరాజు యాదయ్య, పుల్లెంల అచ్చాలు, సట్టు సత్తయ్య, రాధారపు బిక్షపతి, సామ కొండల్ రెడ్డి, మిరియాల రాములు, ఖమ్మం పాటి రాములు, ప్రజ్ఞాపురం విజయసింహ, ఇడుకుల్ల సంపత్, జనగా లింగస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనలు ఎత్తివేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 13*



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ నిబంధనలు ప్రవేశపెట్టడాన్ని ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి భాషపాక రవి కుమార్ అన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఎలాంటి షరతులు లేకుండా ఉండేవిధంగా చర్యలు తీసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాని వెంటనే ఈ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## సిబిల్ స్కోర్ నిబంధనను ఎత్తివేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 3*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను పెట్టడాన్ని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ తీవ్రంగా వ్యతిరేకించాడు. సిబిల్ స్కోర్ నిబంధనను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ, ఇబీసీల నిరుద్యోగ యువకుల ఉపాధి కల్పన కోసం 6000 వేల కోట్ల రూపాయలతో పథకం ప్రవేశపెడితే దాని కోసం ఐదు లక్షల మంది నిరుద్యోగ యువత నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రభుత్వ నిర్ణయంతో నిరుద్యోగులు దళితులు, బీసీలు 16 లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది అని పరమేష్ అన్నారు దరఖాస్తు చేసుకున్న తర్వాత సిబిల్ స్కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయించడం వలన చాలామంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుపేదలు ఆ పథకానికి దూరం అయ్యే అవకాశం ఉన్నదని ఆ నిర్ణయం దరఖాస్తు చేసిన వారి నోట్లో మట్టి కొట్టడమే అవుతుందని విమర్శించారు అంబేద్కర్ అభయహస్తం పథకం ఊసే లేదని ,రాజీవ్ యువ వికాస పథక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే లక్ష నుండి నాలుగు లక్షలు ఇస్తే పేదల బ్రతుకులలో ఎలాంటి మార్పు రాదని కావున చిన్నపాటి పనులు చేసుకుని వారు రోజువారి జీవనాన్ని కొనసాగిస్తారు కావున ఆ నిబంధన వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు

## నరేందర్ అకాల మరణం పట్ల సంతాపం



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 13*

నార్కెట్పల్లికి పట్టణానికి చెందిన నేరడ వెంకటేశ్వరరావు కుమారుడు నరేందర్ అకాల మరణం చెందారు. నార్కట్పల్లి మండల మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ నరేందర్ మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సల్ల సతీష్, ఆరెకట్ల సాంబశివరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## డొంకరోడ్డు నిర్మాణపనుల పరిశీలన



*హుజూర్‌నగర్ రూరల్,మే13,*

ప్రభాతవార్త:మండలం లోని బూరుగడ్డ నుండి హుజూర్‌నగర్ వరకు నిర్మిస్తున్న డొంకరోడ్డు పనులను హుజూర్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాధికఅరుణ్ కుమార్ దేశముఖ్ మంగళవారం పరిశీలించారు. బూరుగడ్డ రైతులు, గ్రామస్తులు హుజూర్‌నగర్ వెళ్ళటానికిఉన్న రోడ్డు లో ఉన్న బ్రిడ్జి శిదిలావస్థకు చేరడంతో రోడ్డు నిరుపయోగంగా మారింది. ఇటీవల రాష్ట్రభారీ నీటిపారుదల సివిల్‌సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ లో పర్యటించినప్పుడు అరుణ్‌కుమార్ దేశముఖ్ గ్రామస్తుల ఇక్కట్లను మంత్రికి విన్నవించారు. దీంతో ఒక కోటి14 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఇటీవల పనులు ప్రారంభం కావటంతో పనుల ను పరిశీలించి నాణ్యత తో ఉండేలా చూడాలని వారికి సూచించారు. పనుల పరిశీలనలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు

## కవి గాయకులు చిరంజీవి సంతాపసభ

*గట్టుప్పల్,13మే,ప్రభాతవార్త:*



డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో నల్లగొండ జిల్లా ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో అమరజీవి కవి గాయకులు నూనె చిరంజీవి సంతాపసభ మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొని గీతాల ద్వారా ఆయన సేవలను స్మరించుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజా నాట్యమండలి నల్లగొండజిల్లా కార్యదర్శి చెలం పాండురంగారావు, గట్టుప్పల్ వార్త రిపోర్టర్ మనసుపాట మహేష్, ఇరిగి నాగరాజు, నూతనగంటి హనుమంతు, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల్ల నవీన్, నూనె చిరంజీవి సోదరుడు నూనె రజనీకాంత్, వారి బంధువులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*కొండమల్లేపల్లి,13మే,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే బాలు నాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు కొనుగోలు చే సిన ధాన్యం వివరాలు, రైస్‌మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు, అదేవిదంగా మద్దతుధర చెల్లింపు, తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి సంబందించిన రికార్డులు కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సమయానికి లారీలు వస్తున్నాయా, మిల్లర్లు సహకరిస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. లారీలు సరిగ్గా రావడంలేదని రైతులు ఎమ్మెల్యే, కలెక్టర్‌ల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే కలెక్టర్ స్పందించి లారీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి రోజుకు ఐదు లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. మిల్లర్లు కూడా రైతుల ధాన్యాన్ని వెంటనే అన్‌లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారివెంట ఇన్చార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిసి ఎస్‌వో వెంకటేష్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, డిసివో పత్యానాయక్, ఆర్డీవో రమణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, తహసీల్దార్ నరేందర్, డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్‌గౌడ్, ఏవో జానకి రాములు, ఆర్ఐ శ్రీనివాస్, సీఈవో పల్లా తిరుపతిరెడ్డి, ఏఈవోలు, వివిద శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్‌జిఎస్ రాష్ట్ర శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

### -తండాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

### -శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*

విద్యాహక్కు చట్టం ప్రకారం కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద దళిత గిరిజన పిల్లలకు25శాతం సీట్లను ఉచితంగా అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శాసనమండలి సభ్యులుఎంసి కోటిరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తన నివాసంలో టిఆర్‌జిఎస్ రాష్ట్ర శిక్షణ తరగతుల కరపత్రాలను సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్ఉన్నప్పటికీ విద్య, ఉద్యోగ వ్యాపార రంగాల్లో గిరిజనులు వెనుకబడి ఉన్నారని, సబ్‌ప్లాన్ నిధులను వారికి ఖర్చుచేసి అభివృద్ధికి పాటుపడాలన్నారు. హాలియా పట్టణంలో ఈనెల 25న నిర్వహించే టిఆర్‌జిఎస్ రాష్ట్ర శిక్షణ తరగతులను



విజయవంతంచేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసిన తండా గ్రామపంచాయతీలకు రెవిన్యూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్‌జిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కుర శంకర్‌నాయక్, రాష్ట్ర సహాయకార్యదర్శి రమావత్ నరేష్‌నాయక్, నేనావత్ అశోక్‌నాయక్, సాగర్ నియోజకవర్గ ప్రధానకార్యదర్శి రమావత్ రమేష్‌నాయక్, ప్రదీప్‌నాయక్, సోషల్‌మీడియా మనీనాయక్, దేవేందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాల అనర్థాల నివారణే ఉయ్యాల లక్ష్యం

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం గృహ ఊయలనుమిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులకు భారంగా అనిపించిన శిశువులను ఊయలో వదిలి వెళ్లినట్లయితేఆ శిశువులను శిశుసంక్షేమశాఖ అధ్వర్యంలో పెంచుతామన్నారు. అనారోగ్యంతో జన్మించిన, సమాజానికిభయపడి జన్మనించ్చిన శిశువులను భారంగా భావించిన కొందరు చెత్తకుప్పలు, కాలువల్లో పడేస్తూశిశు మరణాలకు కారణమవుతున్నారన్నారు. ఇలాంటి అనర్థాలను అవడమే లక్ష్యంగా ఉయ్యాల కార్యక్రమంచేపట్టినట్లు పేర్కొన్నారు. భారంగా భావించిన శిశువును ఊయ్యాలలో వేసినట్లయితే ఆ శిశువును శిశుగృహకుతరలించి వారి అలనా పాలనను చూసుకోవడం జరుగుతుందన్నారు. సంతానం లేని దంపతులకు చట్టపరంగాదత్తత



ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటక్షన్ కమిటి చైర్మన్ చింత కృష్ణయ్య, లీగల్ అడ్వైజర్ వెంకన్న, రమణి, యువశక్తి నిర్వయాసెల్‌నెంబర్ దారం మల్లేష్‌యాదవ్, శిశుగృహ మేనేజర్ దుర్గ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మహ్మద్ నజీమాబేగం, లీలాకుమారి, నాగమణి, పద్మ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ వార్త



# నిరుపేదలకు అండ కమ్యూనిస్టు జెండా

### -జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*



ఐక్య ఉద్యమాలతోనే ప్రజా భాగస్వామ్యంతో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు భారతకమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) పోరాడుతుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లుఅన్నారు. మిర్యాలగూడ మండలంలోని యాద్గార్‌పల్లిలో చింతల రాములు అధ్యక్షతన మంగళవారంనిర్వహించిన ఇందిరమ్మకాలనీ పార్టీశాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకుఅండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కొరకు అనునిత్యం పనిచేస్తున్న పార్టీ సిపిఐఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం లేకుండాపేదలందరికి వాటిని వర్తింపజేయాలన్నారు. వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలుచేపట్టాలని, అదే విధంగా పశువుల దాహార్తిని తీర్చేందుకు గతంలో నిర్మించిన నీటి తొట్లను నింపాలన్నారు. అనంతరం పార్టీ నూతన కార్యదర్శిగా లింగంపల్లి సైదమ్మ, సహాయకార్యదర్శిగా చింతమల సుశీలనుఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సమితి సభ్యులు గోగుల యాదగిరి, వెంకటయ్య, మచ్చ శైలజ, సలికంటి సైదమ్మ, మంద లింగయ్య, ఎం.సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఫెన్షన్లు సక్రమంగా అందేలా చూడాలి

*మాడుగులపల్లి, మే 13ప్రభాతవార్త*

గత ప్రభుత్వ లో కొంత వెనుక, ముందు అయినప్పటికీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో, వికలాంగుల, వృద్ధులకు, వితంతులకు, అందించే పెన్షన్ సరైన సమయానికి అందక, వృద్ధాప్యం లో వారు ఇబ్బందులకు గురవుతున్నారని ముసలి తనం లో చేతి ఖర్చులకు ఆసరగా ఉండే పెన్షన్ల చెల్లింపులో ఆలస్యం కారణంగా వృద్ధులు, అనేక ఇబ్బందులకు గురవుతున్న కారణంగా ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్ లను సరైన సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రభుత్వాన్ని, వికలాంగుల పోరాట సమితి మండల అధ్యక్షులు విరబోయిన సైదులు డిమాండ్ చేశారు.

## టీపీఆర్. ఎమ్మెల్సీ కోటిరెడ్డి ప్రత్యేక పూజలు

*త్రిపురారం. ప్రభాతవార్త:*

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదశ్రీ ఆ య్యాల ఫణికుమారచార్యులు ఆయనకు వేద ఆశీర్వచనాలు అందజేశారు. అంతకుముందు ఆయనను కోలాటాలు, మంగళ వాయిద్యాలతో ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించి ఆలయ ప్రాశిష్టతను తెలియజేసి ఆయనకు దేవాలయ జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియామకమైన సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాసరావు

*నేలకొండపల్లి, మే 13 ప్రభాతవార్త:*

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ) కమీషనర్ లు గా నలుగురిని సోమవారం నియమించింది. వీరిలో ఖమ్మం నగరానికి చెందిన పాండురంగ వెంకట శ్రీనివాసరావు (పీవీ శ్రీనివాసరావు) ఒకరు కావడం విశేషం. ఖమ్మం నగరంలోని శాంతినగర్ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ వరకు పివి శ్రీనివాసరావు చదువుకున్నారు.

## మంత్రి పొంగులేటికి సిపిఐ వినతి

*ఖమ్మం రూరల్ ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఖమ్మం రూరల్ మండల పర్యటనలో భాగంగా పెద్ద తండలో ఓ వివాహ వేడుకకు హాజరైన మంత్రిని సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ , దండి రంగారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఏదులాపురం మున్సిపాలిటీలో పనిచేస్తున్న (ఏఐటియుసి) అనుబంధ సంఘం వర్కర్లకు ఎల్1 లిస్టులో అర్హత వచ్చినప్పటికీ, అధికారులు క్యాన్సల్ చేసినట్లుగా తెలిపారు. కార్మికులుగా పనిచేస్తున్నారే తప్ప వారంతా కడు నిరుపేదలని, ఎల్ 1లో వచ్చిన అర్హత ప్రకారమే ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి పరిశీలన చేస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు పొన్నెకంటి రామకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అనుముల నరేందర్ రెడ్డి సభ్యులు నారపాటి సునీత, ఆర్ నాగభూషణం, సిహెచ్ వెంకన్న, బీ పిచ్చమ్మ, జి లక్ష్మి , వి కళ్యాణి, బి ఉపేంద్ర , ఆర్ శ్రీశైలం ,వి రాంబాబు పాల్గొన్నారు.

## ఎర్రగడ్డతండాలో అమరజవాన్ కు ఘన నివాళి

*కూసుమంచి, మే 11 (ప్రభాతవార్త) :*




ఇండియా, పాకిస్థాన్ బోర్డర్ లో జరిగినటువంటి కాల్పులలో వీరమర ణం పొందిన జవాన్, బంజారా ముద్దుబిడ్డ మురళి నాయక్ కు ఎర్రగడ్డ తండా గ్రామంలో యువకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘన నివాళుర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేశం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా యుద్ధంలో పాల్గొని చివరకు వీరమరణం పొందారని కొనియాడారు. ఎంతో ధైర్యంతో ముందుకు వెళ్లిన మురళీ నాయక్ కు దేశం రుణపడి ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాం అని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

## -ఒన్‌టౌన్ కార్యదర్శి వెంకటరమణ

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*



బిజెపి పార్టీ మిర్యాలగూడ వన్‌టౌన్ ప్రధానకా ర్యదర్శిగా కొంగరి వెంక టరమణ నియమితులైనట్లు మంగళ వారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికిసహకరించిన నా యకులు సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, బంటు గిరి కృతజ్ఞతలు తెలిపారు.

## శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### నేడు వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభం.

### . కూసుమంచి ఎం.ఈ.వో రాయల వీరస్వామి

కూసుమంచి, మే 11 (ప్రభాతవార్త) : ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం కూసుమంచి ఉన్నత పాఠశాల, కూసుమంచి కేజీబీవీలలో శిక్షణ శిబిరాలు ఏర్పాటుకు ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరాలు సోమవారం నుంచి ప్రారంభించి 15 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీపంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో క్రీడలు, డ్యాన్సులు, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.


## కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ గీత కార్మికులకు ఎంతో మేలు

మఠంపల్లి మే 13 (ప్రభాతవార్త)



కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ గీత కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని కంఠమహేశ్వర స్వామి దేవాలయ సమీపంలో మఠంపల్లి, మేళ్లచెరువు మండలాల గీత కార్మికులకు కాటమయ్య రక్ష సేఫ్టీకిట్ ఏ విధంగా వాడాలి అనే అంశంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులు సేఫ్టీ కిటవాడటం ద్వారా ఎటువంటి ప్రాణభయం ఉండదని మోకు ప్రమాదవశాత్తు జారిన సేఫ్టీ కిట్ మనిషిని కాపాడుతుందని అన్నారు ప్రతి ఒక్కరూ సేఫ్టీ కిట్టు వాడాలని గీత కార్మికులకు తెలిపారు ఏ విధంగా వాడాలి అని డెమో ద్వారా గీత కార్మికులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా పలువురు గీత కార్మికులు సేఫ్టీ కిట్టు ద్వారా తాటి చెట్టు ను ఎక్కి గీత కార్మికులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ ముక్క నాగేశ్వరరావు వంగా పవన్ జెర్రిపోతుల శ్రీరామ్ గౌడ్ వీరబాబు మఠంపల్లి గీత కార్మిక సంఘం అధ్యక్షుడు వల్లపు దాసు జోష్ గౌడ్ గౌడ సంఘం అధ్యక్షుడు మహేష్ గౌడ్ హనుమంతు గౌడ్ శ్రీనివాస్ గౌడ్ నర్సయ్య గౌడ్ సైదులు గౌడ్ గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలి




హుజూర్‌నగర్‌టౌన్ మే 13 (ప్రభాతవార్త)

ఈనెల 20న అన్ని కార్మిక ఐక్య సంఘాల ఆధ్వర్యంలో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటియుసి కార్మిక విభాగం సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వం రాయితీలుఇస్తూ కార్మికుల హక్కులను అమలు చేయడంలో మోండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు. కార్మిక వ్యతిరేకమైన 4 కోడ్ చట్టాలను రద్దు చేసి 44 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసించడానికి ఏఐటియుసి అ నుబంధ కార్మిక సంఘాల బాధ్యులు, నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొనాలని సమ్మెను జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో ఏఐటియుసి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జెట్టి ప్రసాద్,ముడుసు పాపారావు,బెజ్జం రమేష్,నరి ్ంహారావు,రమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

హుజూర్‌నగర్‌టౌన్ మే 13 (ప్రభాతవార్త)

విద్యుత్ కార్మికుల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని టిఆర్‌వికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ కంపెనీ కార్యదర్శి పి.కరెంట్‌రావు అన్నారు. హుజూర్‌నగర్ సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట మంగళవారం మేడే పురస ్కరించుకొని టిఆర్‌వికెఎస్ యూనియన్ జెండాను ఆవిష్కరించి ఆయన మాటా ్ల్డుతూ విద్యుత్ సంస్థలను ఆర్టిజన్ల కన ్వర్షన్ కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. 2023 జెఎల్‌ఎం వేతన పే వ్యత్యాసాన్ని సరి చేయడం కోసంయాజమాన్యంతో చర ్చలు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో జరగబోయే సబ్ ఇంజనీరింగ్ స్క్రీనింగ్ టెస్ట్‌లో ప్రశ్నాపత్రం మల్టీపుల్ ఛాయిస్‌లో ఇచ్చేవిధంగా ప్రయత్ని స్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానంగా ఈపిఎఫ్ టు జిపిఎఫ్ సమస్యను పరిష్కరించేందుకు విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ డివిజన్ కార్యదర్శి పోతురాజు రమేష్‌బాబు,టిజి ఎస్‌పిడిసిఎల్ కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ పి.మల్లికార్జున్,జిల్లా అధ్యక్షులు బి.విశ్వనాధచారి,పలు వురు మహిళ ప్రజా ప్రతినిధులు,కార్యవర్గ సభ ్యులు,డివిజన్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## 120 మైక్రాన్ల కవర్లు ఉపయోగించని వ్యాపార సంస్థల కు జరిమానా



నేరేడుచర్ల మే 13 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో120 మైక్రాన్ల కన్న తక్కువ కవర్లు ఉపయోగించిన వాణిజ్య సంస్థలకు మంగళవారం మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేసి జరిమానాలు విధించారు, 120 మైక్రాన్ల కన్నా తక్కువ వాడే ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో బ్యాన్ చేయటం జరిగినది. దీనిలో భాగంగా పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి ఆదేశాల మేనేజర్ షేక్ యాకుబ్ పాష సిబ్బందితో బేకరీలు, టిఫిన్ సెంటర్లు, కిరాణా షాపులు, సూపర్ మార్కెట్లు తనిఖీలు చేసి 120 మైక్రాన్లకన్నా తక్కువగా వున్న సుమారు 15 కిలోల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేసి ఒక్కొక్క హోటల్, బేకరికి 500/ చొప్పున జరిమానా విధించారు. పట్టణము లో గల అన్ని హోటల్స్, బేకరీ, సూపర్ మార్కెట్లు, కిరాణా షాపులు మరియు టిఫిన్ సెంటర్ లో కచ్చితంగా 120 మైక్రాన్ల ప్లాస్టిక్ ను మాత్రమే వాడాలని లేని పక్షంలో జరిమానా విధించి చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈకార్యక్రమములో శానిటరి ఇన్స్పెక్టర్ షరీఫ్ , పర్యావరణ ఇంజనీర్ ప్రవీణ్ వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ సమగ్రత సమైక్యతకు యువత అంకితం కావాలి



నేరేడుచర్ల మే 13 (ప్రభాతవార్త)

దేశ సమైక్యత సమగ్రతకు యువత అంకితం కావాలని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను పిలుపునిచ్చారు ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం నేరేడుచర్లలో కరపత్రాలు ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలై సమాజానికి కంటకులుగా మారుతున్నారని ఇది అంత శ్రేయస్కరం కాదని అన్నారు , ఇటీవల కాలంలో దేశంలో ఉగ్రవాదాన్ని అణచి వేసేందుకు హిందూ ముస్లిం క్రిస్టియన్ సిక్కు బౌద్ధ మతాలు అన్ని ఏకతాటి పైకి వచ్చి భారత్ మాతాకీ జై అనే ఒక చైతన్యవంతమైన నినాదం ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని ఇది భవిష్యత్తులో కూడా ఇలాగే కొనసాగాలని దేశంలో కుల మత తత్వాలకు స్వస్తి పలికే యువత సమాజంనుంచి ఉద్భవించాలనిఆకాంక్షి ంచారు. యువతీ యువకులు సమాజ చైతన్య లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో పరికె భరత్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ పరికె వివేక్ రాము పాల్గొన్నారు

## ఘనంగా మహాలక్ష్మి యాగం

మఠంపల్లి మే 13 (ప్రభాతవార్త).

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ృసింహస్వామి తిరుకల్యాణ మహోత్సవాల్లో భాగంగా మంగళ వారం బొర్రా వెంకట



వాసు దేవా చార్యు లు మరి యు దేవాలయ అర్చకుల చే శ్రీ రాజ్యలక్ష్మి ృ అమ్మవారికి ఏకసహస్ర నామ కుంకుమా ర్చనలు అనంతరం శ్రీ సూక్త సహిత మహాలక్ష్మి ృ యాగాన్ని కన్నుల పండుగ నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ప్రాతః కాలార్చన సుప్రభాత సేవ,ద్రవిడ ప్రబంధన సేవా కాలము తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు స్వామివారి కళ్యాణ మహోత్స వాల సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని తరించారు ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు విజయకుమార్ ఆలయ కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ అర్చకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




## విద్యార్థులంతా ఆరోగ్యంగా, ధృడంగా ఉండాలి



మేళ్లచెరువు మే 13 (ప్రభాతవార్త)

మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ఆటల శిక్షణ కార్య క్రమాలలో ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్ మాట్లాడుతూ విద్యార్థులంతా విద్యాశాఖ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్, వాలీబాల్, క్యారమ్, చెస్, డ్యాన్స్‌లు, కోలాటములు,యోగా, ధ్యానం, అవుట్ డోర్ గేమ్స్, ఇండోర్ గేమ్స్ వలు కార్యక్రమాలలో పాల్గొని ఆరోగ ్యంగా, ధృఢంగా ఉండాలని కోరారు. విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలలో అనేక అవకాశాలు ఉన్నాయని, క్రీడారంగంలో విద్యార్థులు రాష్ట్రస్థాయి, దేశస్థాయి వరకు ఎదగవచ్చని, క్రీడారంగం పట్ల విద్యా ర్థులంతా శ్రద్ధ చూపాలని అనా ్నరు. ప్రతిరోజు విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్నామని ఈ కార్య క్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పిడి గంధం రంగారావు,కొట్టె రవీందర్‌రావు,పిన్ని మధు,రెహానా బేగం,బొగ్గారపు మదన్‌మోహన్‌గుప్త,అర్వపల్లి హనుమంతరావు,ఉయ్యాల నాగేశ్వరరావు, బాలాజీ, అరుణకుమారి, బానక్కర్ రావు, చంద్రశేఖర్‌రావు,శ్రీనివాసరావు,ఉపేందర్,నబి,సంతోష్,సూరి,కాశీబేగంతోపాటు అధిక సంఖ్యలో విద్యా ర్థులు పాల్గొన్నారు.



## కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

మేళ్లచెరువు మే 13 (ప్రభాతవార్త)

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన సిమెంట్ పరిశ్రమల కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, విద్యా,వై ద్యం సౌకర్యాలు కల్పించాలని, కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని కోరారు. కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చిం చారు. ఈ సమావేశంలో ప్రభాకర్,వెంకటేష్, నాగేశ్వరరావు, వెంకన్న,శ్రీను, కృష్ణ,లక్ష్మణ్‌తోపాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్ కు సమ్మె నోటీసు

నేరేడుచర్ల మే 13 (ప్రభాతవార్త)

ఈ నెల 24 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ అశోక రెడ్డి కి సమ్మె నోటీసు ఇచ్చారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సమ్మె

## ప్రపంచ సుందరీ మణుల పర్యటనకు ఘనంగా ఏర్పాట్లు -జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : మంగళవారం జిల్లా కలెక్టర్ ఈ నెల 15వ తేదీన జిల్లాలో ప్రపంచ సుందరి మణుల పర్యటన పురస్కరించుకొని సంబంధిత అధికారులతో కలిసి పోచంపల్లి, యాదగిరి గుట్ట లలో పర్యటించి చేపడుతున్న పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలన్నారు. పోచంపల్లి చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంలో పనులను టూరిజం అధికారితో కలిసి పర్యవేక్షించారు. ప్రపంచ సుందరీమణులు ఈ ప్రాంతం ప్రాధాన్యత సంతరించుకున్నందున స్వయంగా తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో అందుకు తగినట్లుగా అన్ని విధాలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రాష్ట్ర సంచాలకులు డాక్టర్ లక్ష్మితో సందర్శించి వారి సూచనల మేరకు పనులు చేపడుతున్నామన్నారు. ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు పొందినందున ఆ తరహాలో భారత సంస్కృతి సంప్రదాయాలను తెలిపే విధంగా మ్యూజియం ను పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. మ్యూజియం లో చూపరులను ఆకర్షించేలా చేనేత వస్త్రాల అందమైన ఫోటోలు ఏర్పాటు చేస్తామన్నారు. యాంపి థియేటర్ లో ప్రదర్శన ఉంటుందన్నారు. అందుకు తగినట్లుగా సిటింగ్ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విశ్వ సుందరి మణుల



రాకతో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు లో భాగమైన చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా విశ్వవ్యాప్తం కానున్నదని, అంతర్జాతీయ పరంగా మార్కెటింగ్ పెరిగి నేతన్నల జీవితాలలో వెలుగులు చూస్తామన్నారు. ఇప్పటికే ఆదరణ కరుగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి విశ్వసుందరి లను సాదరంగా ఆహ్వానించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. కోలాటంతో విశ్వ సుందరీమణులకు స్వాగతం ఉంటుందని, చేనేత వస్త్రాలు పై వివిధ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కత్, డబల్ ఇక్కత్ లను తెలియజేస్తామన్నారు. సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు ...పోచంపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, సుందరంగా



తీర్చిదిద్దాలని, చెత్త చెదారం తొలగించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు . స్వాగత ద్వారం అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్చీలతో, రంగవల్లులతో, ముగ్గులతో, స్వాగత తోరణాలతో పట్టణం అందంగా చేపట్టాలని, విద్యుత్ దీపాలంకరణ చేయాలన్నారు. విద్యుత్ శాఖ, ఫైర్ స్టేషన్, అధికారులు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని, వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని పోచంపల్లి లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ శాఖ అధికారులు భద్రత దృష్టిలో ఉంచుకొని బందోబస్తు చేపట్టాలని అన్నారుఈ సమావేశంలో టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి, చౌటుప్పల ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఏసీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేత

ఆలేరు, మే 13 ప్రభాతవార్త



ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 1992,93 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు, పట్టణానికి చెందిన తోటి పూర్వ విద్యార్థిని లక్ష్మీ ప్రసన్న కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో , అప్పడాల వ్యాపారం చేసుకునేందుకుగాను తక్షణ సహాయంగా 10 వేల రూపాయల అందజేసినారు . ఆర్థిక ఇబ్బందుల కారణంగా అధైర్య పడవద్దు అని, అండగా ఉంటామని భరోసా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు యేలుగల కుమారస్వామి, పాశికంటి కృష్ణ, బాల లక్ష్మి, నుస్రత్, మాధవి, అరుణ, శాంత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## బేగంపేటలో సుమన్ సాయం

రాజాపేట, మే 13 ప్రభాతవార్త



రాజాపేట మండలం బేగంపేట పంచాయతీ సిబ్బంది కాసుల స్వామి కి మంత్రాల సుమన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం చేశారు. బేగంపేట గ్రామపంచాయతీ సిబ్బంది కాసుల స్వామికి దురదుష్టవశాత్తు కాలు పోయినందున హాస్పిటల్ ఖర్చుల కోసం ఆర్థిక సహాయం గా 8000 రూపాయలు దేవనపల్లి గణేష్, గౌడల్లి రాజేష్, చిగుర్ల గణేష్, మంత్రాల, సుమన్, గౌర వినయ్ లు అందజేసి మనోధైర్యాన్ని అందించారు.

## వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాజాపేట, మే 13 ప్రభాతవార్త

వేసవికాలంలో ఈనెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు రఘునాథ పురం శ్రీ సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ స్కూల్లో నిర్వహించే ప్రత్యేక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివే విద్యార్థులు ఉదయమైనది గంటల నుండి 11 గంటల వరకు కొనసాగే శిబిరంలో పాల్గొనాలన్నారు. ఇండోర్ ఔట్డోర్ గేమ్స్ ,స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్, డ్రాయింగ్ స్కిల్స్ విషయాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని వివరించారు.

## హమాలీ కార్మికునికి చేయూత



రాజాపేట, మే 13 ప్రభాతవార్త

నర్సాపురం గ్రామానికి చెందిన ఏఐటీయూసీ హమాలి కార్మికుడు నీల జాంగిర్ దాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రమాదవశాత్తు కింద పడి చేయి విరిగిపోగా విషయం తెలుసుకున్న పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి మంగళవారం పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ నాగిర్తి గోపి, చిగుళ్ల లింగం,ఎమ్మ భాస్కర్, నీల నవీన్ పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలి



తుర్కపల్లి, మే 13 ప్రభాతవార్త

సాగు నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని డాక్టర్ హిందూధర్ రెడ్డి, డాక్టర్ సూప్త సర్కార్ లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు రైతులకు అవగాహన కల్పించడానికి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరాల మేరకే రసాయనాలను వినియోగించాలని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని, తక్కువ యూరియా వాడాలని, సాగు ఖర్చును తగ్గించాలని, రసీదులను భద్రపరచాలని, కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలని, పంట మార్పిడి పాటించాలని, సుస్థిర ఆదాయాన్ని పొందాలని, చెట్లను పెంచాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల, ఏవో శ్రీ ఉమా, ఏఈవోలు పృథ్వీరాజ్, రాకేష్, దివ్య, జెస్సి, రైతులు పాల్గొన్నారు

## విస్తృతంగా సభ్యత్వ నమోదు చేపట్టాలి



ఆలేరు, మే 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆలేరు కురుమ సంఘం పట్టణ , మండల అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, బండ పర్వతాలు , లు అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణం రహదారి బంగ్లాలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం క్రియాశీల సభ్యత్వ నమోదు బుక్కులను,వివిధ గ్రామాలకు కురుమ సంఘము అధ్యక్షులు, కార్యదర్శులకు బుక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగనన చేపట్టడం హర్షనీయమని, కురుమల ఐక్యత చాటుతూ, కురుమ కులస్తులంతా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ , ఉపాధ్యక్షులు బండి నాగయ్య , ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్ , కోశాధికారి కొన్నె మల్లేష్ , బహదూర్ పేట కురుమ సంఘం అధ్యక్షులు బీదని కొమ్ముర్రయ్య, బండి శ్రీనివాస్ , మంగ నరసింహులు, జెన్నే బిక్షపతి, ఎగ్గిడి రవీ , జెట్టా సిద్దులు , బూడిగే సిద్దులు , పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

ఆలేరు మే 13 ప్రభాతవార్త



ఆలేరు మున్సిపాలిటీ 4 వ వార్డు కు చెందిన మొరిగాడి సత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ సహకారంతో బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ అధ్వర్యంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ బేతి రాములు, మాజీ కో ఆప్షన్ సభ్యులు సీసా రాజేష్, , మాజీ వార్డు మెంబర్ జింకల రామకృష్ణ యాదవ్, వార్డు అధ్యక్షులు సీసా సత్తయ్య,గణగాని ఆనంద్ గౌడ్, భిక్షమయ్య గౌడ్ యువసేన అధ్యక్షులు గోరేమియా, సంతోష్ ,ఎండీ ఫయాజ్,చీట్టిమల్ల వెంకటేష్,గట్టు శ్రీనివాస్,మొరిగాడి వెంకటేష్ బొల్లారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం పెద్ద ఎత్తున సిద్ధం కావాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటంరాజు కార్మికులకు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా విస్తృత సమావేశంలో ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రికసమ్మె గోడపోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గ హక్కులు కాలరాస్తుందని విమర్శించారు. ధరలు నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరిగి ప్రజల కొనుగోలు శక్తి తీవ్రంగా పడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని అన్నారు. దేశంలో 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో పెరిగి పెద్దవైన ప్రభుత్వ రంగ సంస్థలని, గనులు భూములు ఓడరేవులు సహజ వనరులన్నిటిని స్వదేశీ విదేశీ బడా పెట్టుబడుదారులకు కారు చౌకగా అమ్ముతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మతం పేరుతో ప్రజల మధ్య



విద్వేష రాజకీయాలు చేస్తూ సమస్యలను పక్కదోవ పట్టిస్తూ కాలం గడుపుతుందని ఎద్దేవ చేశారు. ఈ విధానాలను ప్రతిఘటించడం కోసమే కార్మిక వర్గం 145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో రైతాంగం కార్మిక వర్గం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతల మల్లయ్య యల్క సోమయ్య గౌడ్ సహాయ కార్యదర్శి లకావత్ బాలాజీ నాయక్ ఉపతల వెంకన్న నాగి లింగయ్య ఒగ్గు సైదులు కూర జహంగీర్ చిక్కుల్ల ఉపేందర్ ముస్తఫా రాజు నరహరి నాగరాజు శ్రీను పరశురాములు మంజుల పార్వతి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామదేవతలను పూజించుకోవడం మన సాంప్రదాయం

నూతనకల్... మే 13 ప్రభాత వార్త...


గ్రామ దేవతలను పూజించడం మన సంప్రదాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణానాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండా ఆవాసం బద్య తండాలోని శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నాలుగవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి తొలి బోనం ఎత్తిన ఆయనతోపాటు తండాలోని మహిళలు అమ్మవారికి ప్రత్యేకంగా వండిన బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆయా ప్రాంతాల నుండి బంధువుల రాక, ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించడంతో గ్రామంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ సందర్భంగా గుగులోతు కృష్ణానాయక్ మాట్లడుతూ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో తండా ప్రజలు



సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నేనావత్ రెడ్యా నాయక్, ధరావత్ కిర్యా నాయక్, మాజీ వార్డు సభ్యులు నేనావత్ సైది శంకర్ నాయక్, చంప్లా నాయక్, వీర నాయక్, మాన, నేనావత్ పంతుల, దేవోజీ, లింగా, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష మల్లె పుష్పార్చన

సూర్యాపేట టౌన్, మే 13, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా మంగళవారం స్వామివారికి లక్ష మల్లెలతో అర్చనలు నిర్వహించారు ఆండాళ్ గోష్ఠి మహిళా భక్తుల ఆధ్వర్యంలో అర్చనలు నిర్వహించగా యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యులు సంకల్పం చెప్పి మల్లె పుష్పార్చన విశిష్టతను తెలిపారు. ఆలయ అర్చకులు శ్రీహరి ఆచార్యులు సంకర్షణాచార్యులు ఫణికుమార్ ఆచార్యులు ఆలయ కార్యనిర్వహణ అధికారి వై శ్రీనివాసరెడ్డి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజ అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. సాయంత్రం పట్టణ పురవీధులలో స్వామివారిని భజనలతో కోలాటాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో మహా పూర్ణాహుతి నిర్వహించి కోనేరులో చక్రస్నానం నిర్వహించానున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు తెలిపారు బుధవారం సాయంత్రం శ్రీ పుష్ప యాగంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలకనున్నట్లు వారు తెలిపారు.

# ధాన్యం సేకరణలో జాప్యం చేయవద్దు అధికారులు అందుబాటులో ఉండాలి

ప్రభాతవార్త: నడిగూడెం,(సూర్యాపేట)

కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెజస్ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. నాగారం మండలం వర్ధమానుకోట, నాగారం బంగ్లాలలో ఐకెపి ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? ధాన్యం అమ్మకాల వివరాలతో కూడిన రసీదులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సమకూరుస్తున్నప్పటికీ ధాన్యం సేకరణలో ఎందుకు జాప్యం జరుగుతోందని అడిగారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంటదివెంట నిర్దేశిత మిల్లులకు తరలించాలని, లారీలు, హమాలీల కొరత తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మిల్లుల వద్ద మిల్లర్లు సకాలంలో ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం దిగుమతి మిల్లర్లు వేగంగా జరపాలని, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహిస్తూ తుది దశకు చేర్చారని, అన్ని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, పంట విక్రయం విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య, డియమ్ సియస్ ప్రసాద్, ఎఓ క్రిష్ణ కాంత్, ఆర్ఐ అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# మిల్లర్లు ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు నిర్వా హకులకి సూచి ంచార ు.మంగ ళవ ారం సూర్యాపేట మండలంలోని బాలెంల 2 ఐ కే పి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బాలెంల 2 కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటివరకు 12626.40 క్వింటాల ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు. రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17 రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులనకు సూచించారు. ఆకస్మిక వర్షాలు పడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. తదుపరి బాలెంలలోని వజ్ర రైస్ ఇండస్ట్రీస్ ని అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దాన్యం పెండింగ్ పెట్టకుండా వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇంచార్జి పుష్ప లత, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా పాలిసెట్ పరీక్షలు

సూర్యాపేట టౌన్, మే 13, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలో పాలిసెట్ పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా పాలీసెట్ జిల్లా కోఆర్డినేటర్ కె సుజాత ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ఏ, బీ సెంటర్ లు, ఎస్వీ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్కే ఎల్కె డిగ్రీ, పీజీ కళాశాల, శ్రీ మేధా జూనియర్ కళాశాల, శ్రీనిధి జూనియర్ కళాశాలలో జరిగే ఎనిమిది సెంటర్లలో పరీక్షలను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూశారు. 1436 మంది బాలురు, 1362 బాలికలు మొత్తం 2798 మంది దరఖాస్తు చేసుకున్నారు. 1330 మంది బాలురు, 1260 మంది బాలికలు మొత్తం 2590 హాజరు కాగా, 106 మంది బాలురు, 102 బాలికలు మొత్తం 208మంది గైరాజరయ్యారని ఆమె తెలిపారు.

# రాజీవ్ యువ వికాసానికి సివిల్ స్కోర్ లింకు పెట్టొద్దు

తుంగతుర్తి. మే 13. ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన రాజు యువ వికాసం పథకానికి సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్ ఇస్తామని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి యువతను మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ లక్షలాదిమంది నిరుద్యోగులకు ఆశ కల్పించి దరఖాస్తులు సేకరించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం సిబిల్ స్కోర్ ఉంటేనే రాజు యువ వికాసానికి అర్హులని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు ఈ విధమైనటువంటి ప్రకటనలు చేయడం అన్ని వర్గాల యువతను మోసం చేసిందని అన్నారు. సిబిల్ స్కోర్ ఉండాలనే పద్ధతిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎత్తివేయాలని అన్నారు. ఎన్నో మాయ మాటలు చెప్పి నిరుద్యోగ యువత ఓట్లను దండుకుని అధికారాన్ని పొందిన కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. నిరుద్యోగ భృతి మరిచిపోయి ది ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి చేసిన వాగ్దానం ప్రకారం దరఖాస్తుదారులలో అర్హులైన యువకులందరికి రాజు యువ వికాస స్కీం వర్తింపచేయాలని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. గునుగంటి సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

### .జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్

*భువనగిరి, మే 13 ప్రభాతవార్త*

:వానకాలం 202526 కు వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతున్న



సందర్భముగా నకిలి విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీ ్మనారాయణ లు హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరం లో నకిలీ విత్తనాలు అరికట్టడంలో వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా సమావేశం నిర్వహించారు.వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులతో ప్రత్యేక స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. ఈ స్పెషల్ స్క్వాడ్స్ బృందాలు నకిలి విత్తనాలు అమ్మే వారిపై నిఘా పెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారన్నారు. వ్యవసాయ అధికారి గోపాల్ మట్లాడుతూ... విత్తనాల లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రసీదు పొందాలని, పంట కాలం ముగిసేవరికి రసీదును జాగ్రత్త పరచాలన్నారు.



విత్తన నాణ్యత లోపం వలన జరిగే పంట నష్టమును నిర్ధారించి, పంట నష్ట పరిహారం ఇప్పించడానికి విత్తన కొనుగోలు రసీదు తప్పనిసరి అని గుర్తుంచుకోవాలన్నారు. కొనుగోలు చేయధలిచిన ప్రతి పత్తి విత్తన ప్యాకెట్ పై ప్యాకింగ్ తేదీని సరిచూసుకోవాలని తెలియజేసారు. అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ లక్ష్మీ ్మనారాయణ మట్లాడుతూ. ఎమ్మార్పీ రేటు కన్న ఎక్కువ ఇచ్చి విత్తనాలు కొనగోలు చేయరాదన్నారు. ఎవరైనా ఎమ్మార్పీ రేట్ అధిగమించి ఎక్కువ అమ్మజూపిన వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి తెలియచేయాలన్నారు. సమీపంలో లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ నుంచి కాకుండా ఇతరుల ధగర నుండి విత్తనాలు కొనరాదని, ప్రధానంగా విడి విత్తనాలు అమ్మే వారి దగ్గర, రాత్రి సమయంలో అమ్మే వారి కంటే ఎమ్మార్పీ తక్కువగా అమ్మే వారి దగ్గర, అనుమానాస్పదంగా వ్యవహారించే వారి దగ్గర, అసలు కొనరాదన్నారు. ఎవరైన నకిలి విత్తనాలు అమ్మటానికి ప్రయత్నం చేస్తే వెంటనే మీ మండల వ్యవసాయ అధికారికి గాని,పోలీస్ అధికారులకు గానీ గోప్యంగా తెలియచేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి, ప్రత్యేక స్క్వాడ్స్ వచ్చి నకిలి విత్తనాలను స్వాధీనం చేసుకొని వారిపై క్రిమినల్ కేసులు పెట్టి ఛట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలియజేసారు.ఈ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.




## రైతుల ధాన్యంలో కోతలు విధించవద్దు

### మండల రైతు సంక్షేమ సంఘం అధ్యక్షులు

### చిలక పెంటయ్య

*చందుర్తి మే 13 ప్రభాతవార్త*



రైతులు పండించిన వరి ధాన్యంలో కోతల విధిస్తున్నారని, లారీకి 6 క్వింటాళ్ల ధాన్యం కోత విధిస్తూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నారని రైతు సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిలుక పెంటయ్య ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ప్రారంభం రోజున ఒక బస్తాకు 42 కిలోల తూకం వేస్తామని చెప్పి, ప్రస్తుతం 42 కిలోల 300 గ్రాముల ధాన్యం తూకం వేస్తు రైతులను మోసం చేస్తున్నారన్నారు. కేంద్రాల నిర్వహకులు తమ బంధువుల ధాన్యాన్ని మొదట తూకం వేస్తూ క్రమ పద్ధతి పాటిస్తా లేరన్నారు. సంచికి రెండు రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ధాన్యం కోతలు విధించకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ సంఘం నాయకులు పోతరాజు తిరుపతి, లక్కర్సు రాజేశం, కోట తిరుపతి, తోట శ్రీనివాస్, బొల్లు వెంకటి, పోతరాజు మోహిని, నక్క మైపాల్, రైతులు పాల్గొన్నారు.

## యువత గ్రామీణ స్థాయి నుండి జాతీయస్థాయికి ఎదగాలి

### -అట్టహాసంగా ప్రారంభమైన ఉమ్మడి నల్లగొండ జిల్థాసాయి కబడ్డీ పోటీలు

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*



యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐఎం.లక్ష్మయ్య అన్నారు. మంగళవారం రాత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 13 నుండి 15 వరకు మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను పిఎస్ ఎస్ఐ సంజీవరెడ్డి, సుదర్శన్ అన్న యువసేనతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూసమాజ అభివృద్దిలో



యువత పాత్ర కీలకమని, దానిని గుర్తించకుండా సెల్‌ఫోన్ సర్వస్వమంటూ పెడదారిలో పయనిస్తున్నయువతను సన్మార్గంలో నడిపించేలా చేయాలన్నారు. సుమారు 30 టీములు నమోదైనట్లు నిర్వహకులు తెలిపారు.ప్రథమ బహుమతి రూ.30వేలు మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరేందర్‌గౌడ్ అందజేయనున్నట్లు తెలిపారు.ద్వితీయ రూ.25వేలు కుసుమ జాన్‌రెడ్డి-రంగమ్మ జ్ఞాపకార్థం, తృతీయ-బత్తుల రాంరెడ్డి,పెద్ద లింగారెడ్డి జ్ఞాపకార్థం రూ.20వేలు, నాల్గవ బహుమతి తంగెళ్ల రాంరెడ్డి జ్ఞాపకార్థం 18వేలు, ఐదవ బహుమతి-అల్లుబెల్లి పెద్దనాగిరెడ్డి రూ.15వేలు, అరవ బహుమతికొత్తపల్లి సోమయ్య జ్ఞాపకార్థం,రూ.13వేలు, ఏడవ బహుమతి- బీరవెల్లి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి రూ.10వేలు, 8వ బహుమతి 8వేలు, తొమ్మిదవ బహుమతి 6వేలు, పదవ బహుమతి 5వేలతో పాటుషీల్డ్ అందజేయనున్నట్లు తెలిపారు.

## ముల్కచర్లలో క్షుద్ర పూజల కలకలం

### -ఇరువురిపై కేసు నమోదు

*మిర్యాలగూడ, మే 13 ప్రభాతవార్త*

అడవిదేవులపల్లి మండలం ముల్కచర్లలో మంగళవారం క్షుద్రపూజల కలకలం చెలరేగింది.గ్రామంలోని పురాతన కోట సమీపంలో ఉన్న మైసమ్మగుడి వద్ద గుర్తు తెలియని దుండగులుపెద్ద ఎత్తున ముగ్గులు వేసి, దున్నపోతును బలి ఇచ్చి ముగ్గు మధ్యలో హోమం చేసి అందులో దానిని కాల్చివేశారు. పసుపు కుంకుమ కుండలను ఏడు వైపులా ఏర్పాటు చేసి ఉంచడంతో భయంకరంగా మారిన ఈ ప్రాంతాన్ని చూసి గ్రామస్తులు తీవ్ర భయాందోళణకు గురవుతున్నారు.ఎవరు క్షుద్ర పూజలు చేశారని గ్రామానికి కీడు జరుగుతుందని తీవ్ర అందోళనలు వ్యక్తం చేస్తున్నారు. తాజా మాజీ సర్పంచ్‌పెరుమాళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ తమ గ్రామంలో పురాతన ఏడు కోటలు ఉన్నాయని, రాజులు పరిపాలించిన ప్రాంతంకావడంతో వాటిలో గుప్త నిధులు ఉన్నాయని భావించి కొన్ని ఏళ్లుగా గుర్తు తెలియని దుండగులు పూజలు చేస్తూ, త్రవ్వకాలుజరిపే వారిని గతంలో వీటిపై పలు పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయన్నారు. సమాచారం అందుకున్నఎస్ఐ శేఖర్ సంఘటనాస్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. అదే గామానికి చెందిన నేతినూరుజనార్ధన్ అనే వ్యక్తి వేరే ప్రాంతానికి చెందిన భూత వైద్యుడు సంపత్‌ను తీసుకొచ్చి పూజలు జరిపించినట్లు గుర్తించారు.వారిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తమ కుటుంబంలో అనారోగ్యం పోయేందుకు పూజలు జరిపించినట్లు తెలిపాడని ఎస్ఐఅన్నారు. వారిపై మూగజీవాలను బలి చేసిన చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## భ యం వద్దు :

### వైద్య ఆరోగ్యశాఖ అధికారులు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*

పసర మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు కుష్టువ్యాధి ఎల్సిడిసి సర్వే నిర్వహించి ఆరోగ్య కేంద్రంలో అవగాహన కల్పించారు. పసర ఆరోగ్య కేంద్రంలో అనుమానిత కేసులను పరీక్ష చేయగా రెండు కేసులను గుర్తించారు. నల్ల మచ్చలు, స్పర్శ లేకుండా మొద్దు బారిన, దీర్ఘ కాలికంగా ఉండే పుండ్లు, ఈ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలన్న ధ్యేయంతో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టడంతో మరింత లోతుగా సర్వే నిర్వహిస్తున్నమన్నారు. ప్రస్తుతం నమోదైన కేసుల విషయంలో వైద్యాధికారులుపసర డాక్టర్ మధు, డి పి ఎం ఓ సాంబయ్య, ఇబ్బంది లేదనే చెబుతున్నారు. సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ, కేసులు నమోదు విషయంపై ఆందోళన చెందాల్సి న అవసరం లేదంటున్నారు. సర్వేలో కాకుండా ఎవరైనా ఆస్పత్రులకు వచ్చి పరీక్షలు చేయించుకుంటే కుష్టుగా నిర్ధారణ అయి తే నివారణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతు న్నారు. మల్టీడ్రగ్ థెరపీ (ఎండీటీ) ద్వారా రోగికి వైద్య సహాయం అందించడంతో కొద్దినెలలల్లోనే పూర్తిగా నయం అవుతుందంటున్నారు. అయినప్పటికీ తమ శాఖ ప్రత్యేక దృష్టి సారించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు పాల్గొన్నారు.



# మతమార్పిళ్లను నిరోధించాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీమ్ కోర్టు తీర్పుపై హర్షం

*సూర్యాపేట టౌన్, మే 13, ప్రభాతవార్త:*

25వ అధికరణ ప్రకారం!!ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు మత స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కురాజ్యాంగం పై ప్రతి వ్యక్తి అవగాహనా కలిగి ఉండాలి శాంతినగర్, సూర్యాపేట బేతెస్థ మినిస్ట్రీస్ క్యాంపస్ నందు తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలే ఏప్రిల్ 8 న న్యూఢిల్లీ భారదేశంలో 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు నని సుప్రీమ్ కోర్టుపేర్కొందని, మతమార్పిళ్లను నిరోధించాలన్న పిటిషన్ కొట్టివేసిన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు తీర్పు ఇవ్వడమం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు, రాజ్యాంగం తోనే దేశం అభివృద్ధి చెందుదని, భారతదేశంలో పౌరులందరికీ మతస్వాతంత్ర్యపు హక్కును, అధికరణలు (ఆర్టికల్స్) 25, 26, 27, 28 ల ప్రకారం ఇవ్వబడిందనీ. ఈ స్వేచ్ఛా స్వాతంత్రం!! సెక్యులరిజం !!సూత్రాలను స్థాపించుటకు ఉద్ద్యేశించినవి. భారత రాజ్యాంగం ప్రకారం , భారతదేశంలోని అన్ని మతాలు సమానమే, ఏ మతమూ ఇతర మతంపై ప్రాధాన్యతను కలిగి లేదనీ. ప్రతి పౌరుడు తన ఇష్టానుసారం మతాన్ని అవలంబించుటకు స్వేచ్ఛ కల్పింపబడ్డాడు అనీ, పౌరులు తమ మతాలగూర్చి ఉపన్యసించవచ్చు, అవలంబించవచ్చు, మతవ్యాప్తికొరకు పాటుపడవచ్చుననీ!!25!!వ అధికరణ



ప్రకారం!!ప్రతి వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని స్వీకరించవచ్చు అనీ సుప్రీమ్ కోర్టు తీర్పు తేల్చి మరొకసారి చెప్పిందని అన్నారు. ఈ కార్యక్రమం లో సువార్త చర్చి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్, బిషప్ డా ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు, పాస్టర్ రాజు ఉటుకూరి, రెవ డా పంది మార్క్,రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పాస్టర్ రెవ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ కె. లాజర్, యం. రూబెన్, పి. వి. బోయాజ్, డికెన్ ఫాదర్ శ్యాగ యాకోబు, ప్రేమ్ సాగర్, కొమ్ము హోసన్నా, బాణాల సైమన్ తదితరులు పాల్గొన్నారు

# రసాయనాల ఎరువుల వాడకం తగ్గించాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 13:*



వ్యవసాయ పంట పొలాల్లో దిగుబడి కోసం రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని పోషకాలతో ఉన్న ఎరువులను ఉపయోగించాలని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం అనుముల మండలం పాలెం గ్రామంలో కంప సాగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైరు ఎదుగుదలకు అధిక యూరియా వాడకాన్ని తగ్గించాలని తద్వారా పెట్టుబడి తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరం మేరకే రసాయనాలను వాడాలని భూమితల్లి ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పంట మార్పిడితో అధిక దిగుబడులు పొందవచ్చు అని పంట సాగు కోసం నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని కోరారు. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో హాలియా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి సరిత, వ్యవసాయ రైతులు అభ్యుదయ రైతులు కాట్నం రామయ్య, కాట్నం సైదయ్య, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ లో పలువురి చేరిక

*రామన్నపేట మే 13 ప్రభాత వార్త*



అసెంబ్లీలో నిత్యం ప్రజల పక్షాన ప్రజా గొంతుకై నినాదిస్తున్న శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు మాటలకు ఆకర్షితులై పలువురు మంగళవారం సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం పార్టీ కార్యకర్తలు పాటుపడాలని, నిత్యం పేదల పక్షాన ఎర్రజెండా ప్రజా సమస్యలపై పోరాడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీ చేయనని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పార్టీలో చేరిన బోగారం గ్రామానికి చెందిన తెలుసూరి మల్లేశం కూనూరు కబీర్దాస్ల కు పార్టీ కార్యదర్శి ఊట్కూరి నరసింహ పార్టీ కండువాలను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, భగవంతు, రచ్చ యాదగిరి, ఊట్కూరి కృష్ణ, పర్సా సుదర్శన్ పాల్గొన్నారు.

# ఆల్ స్టైల్ మార్సెల్స్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*భువనగిరి రూరల్ మే 13 ప్రభాతవార్త*

:భువనగిరి పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవనంలో మంగళవారం ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలోని మండలాలకు చెందిన కరాటే, కుంగ్ ఫూ,తైక్వాండో వివిధ అకాడమీలకు చెందిన మాస్టర్స్ అందరూ పాల్గొని జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా బాలరాజు, అధ్యక్షులుగా అన్నపు వెంకట్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా రాచకొండ రాజు, భువనగిరి ముత్యాలు, ఎల్లంకి శంకర్, కోశాధికారిగా గంగాదేవి జంగయ్య, సహాయ కార్యదర్శిగా మారగాని సుదర్శన్,భోగా వెంకటేశు, క్రాంతి కుమార్, అప్పం చెన్నకేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా ఎర్ర మహేష్, కస్తూరి రాములు,దొడ్డి శ్రీను, కనుకరాజు,ఎండి గౌసు, కరుణాకర్,వినోద్ కుమార్, నిఖిల్,శ్యామ్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# గ్రామ అభివృద్ధికై ముందుకొచ్చిన రైతులు

## పరిశ్రమల ఏర్పాటుకు రైతుల అంగీకారం..

*. రామగిరి ప్రభాతవా*

హైదరాబాద్ లోని సచివాలయంలో రత్నాపూర్ గ్రామానికి సంబంధించిన రైతులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి రత్నపూర్ గ్రామ అభివృద్ధికి సంబంధించి రాబోతున్న పరిశ్రమలు,పలు విషయాలు చర్చించారు. రత్నాపూర్ లో నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ కారిడార్ కోక కోలా కంపెని ఈ ప్రాంతంలో నేలకొల్పడం ద్వారా నిరుద్యోగులైన యువతకు తమ స్వగ్రామం మరియు తమ ప్రాంతంలోనే మెరుగైన ఉద్యోగం లభిస్తుందని శ్రీధర్ బాబు రైతులకు, నాయకులకు తెలియజేశారు. భూమి కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి సరియైన నష్టపరిహారం మరియు రత్నాపూర్ ప్రజలకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని హామీ ఇచ్చారు. రత్నాపూర్,రామగిరి మండల మహిళా మాతలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా ప్రముఖ కుట్టు మిషన్ సంస్థ అయిన ఉషా కంపెనీ వారిచే మహిళలకు ట్రైనింగ్ ఏర్పాటు చేయించి రాబోవు రోజులలో ఇక్కడే వస్త్ర పరిశ్రమలకు సంబంధించిన ఎంవోయూ అయ్యేలా చేయించి మహిళ మాతలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించడంలో ముందుండి ఈ ప్రాంతాన్ని డెవలప్ చేస్తానని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. రత్నాపూర్ రైతు సోదరులు స్వచ్ఛందంగా తమ భూమిని అభివృద్ధి కోసం ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య, పొన్నం శ్రీనివాస్,మట్ట రాజకుమార్,రైతులు కొండ్రు అంజన్న, కొడాలి సది ,ధర్మముల వెంకటేష్, కండె పోషం,కెక్కర్ల శ్రీనివాస్, దాసరి రామచంద్ర, తొట్ల రాయమల్లు, కండె గట్టయ్య, మన్నాల రవీందర్, మన్నాల రాజు,దాసరి సురేష్, గొర్రె కొమురయ్య, బెజ్జాల లక్ష్మణ్, బెజ్జాల,రాజేష్, అంగూరి నారాయణ, బెజ్జాల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జంక్షన్, క్రాసింగ్‌ల వద్ద సూచిక, భద్రత బోర్డులు కరువు

## మరిమడ్ల సిరిసిల్ల రోడ్డు మార్గంలో వాహనదారులకు ఇబ్బందులు

*కొనరావుపేట, ప్రభాతవార్త.*

కొనరావుపేట మండలంలోని మరిమడ్ల సిరిస్లి డబుల్ రోడ్డు మార్గంతోపాటు గ్రామాలకు వెళ్లే రోడ్డు మార్గాలలో సూచిక, భద్రత బోర్డులు లేకపోవడంతో ఆ మార్గాల గుండా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలోనే పెద్ద మండలమైన కొనరావుపేటకు ప్రత్యేకత ఉంది. ఈ మండలం నిజామాబాద్ జిల్లాకు అనుకోని ఉంది. మండలంలోని మరిమడ్ల గ్రామం దాటితే నిజామాబాద్ జిల్లా సరిహద్దు మండలం సిరికొండ ప్రారంభం అవుతుంది. అయితే రాజన్న సిరిసిల్లా జిల్లాకు నిజామాబాద్ జిల్లా నుండి వేములవాడ రాజన్న ఆలయం దర్శనానికి, సిరిసిల్ల నుండి హైదరాబాద్ వెళ్ళడానికి తక్కువ దూరం కావడంతో ఈ రోడ్డు మార్గంలో ఆయా ప్రాంతంలోని వాహనదారులు ఎక్కువగా ప్రయాణిస్తారు.

# భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానం లో ఘనంగా సప్తమ వార్షికోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, చిలువేరు కాశీనాథ్

*దేవరకొండ, మే 13, ప్రభాతవార్త:*





పట్టణంలో ఉన్న శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం సప్తమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, అఖిలభారత పద్మశాలి అన్నసత్రాల మార్గదర్శకులు చిలువేరు కాశీనాథ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. వేడుకలలో భాగంగా పూజలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, హోమం, అన్నదానం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామి వారి ఆశీర్వచనం పొంది దేవస్థానం అభివృద్ధికి ప్రతినిత్యం తోడ్పాటు అందించి, ఆర్థికంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రత్యేకంగా దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాల సహకారం అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కోశాధికారి చేరుపల్లి ఎల్లయ్య, గౌరవ సలహాదారులు వనం చంద్రమోళి, శిరందాస్ కృష్ణయ్య, పున్న వెంకటేశ్వర్లు, చిలువేరు చంద్రమోళి, పగిడిమర్రి సత్యమూర్తి, వనం యాదయ్య, గాజుల రాజేష్, శిరందాసు శ్రీనివాసులు, రావిరాల చిన్న వీరయ్య, గాజుల వినయ్, మాకం చంద్రమోళి, వనం శ్రీనివాసులు, గీత సత్సంగ సమితి అధ్యక్షులు నీల పాండరయ్య , అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో ఆధారాలు పక్కాగా నమోదు చేయాలి

## కోర్టు అధికారులతో సమన్వయంతో పని చేయాలి ఎస్పీ నరసింహ

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కేసుల్లో శిక్షల అమలు, పెండింగ్ కేసుల పరిష్కారం కు సంభందించి కోర్టు, పోలీసు శాఖ సమన్వయం పై మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం లో పోలీసు అధికారులు, కోర్టు డ్యూటీ సిబ్బందితో జిల్లా ఎస్పీ కె. నరసింహ సమీక్ష నిర్వహించారు. పలు సూచనలు సలహాలు అందించారు. కోర్టుల్లో పెండింగ్ లో ఉన్న కేసులు, కోర్ట్ క్యాలండర్ తదితర అంశాల గురించి సమీక్షి ంచారు. లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పెండింగ్ లో ఉన్న కేసులను ఎక్కువ పరిష్కరించాలి అన్నారు. కేసుల్లో నిందుతులను దోషులుగా నిరూపించి శిక్షలు పడేలా దర్యాప్తు అధికారులు దర్యాప్తును పక్కాగా, నైపుణ్యంతో చేయాలని సూచించారు. కోర్టు అధికారులతో సమన్వయంతో పని చేయాలి, సాక్షులను, నింధితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరచాలి అన్నారు.నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో దర్యాప్తు అధికారి కి ఎంత బాధ్యత ఉంటుందో కోర్టు డ్యూటీ సిబ్బందికి కూడా అంతే బాధ్యత ఉంటుంది అన్నారు. ఆధారాలను, సాక్షాలను పక్కాగా నమోదు చేయడం, సాంకేతిక ఆధారాలు నమోదు చేయడం కేసుకు సంబంధించిన ఆధారాలను స్టోర్ చేయడం ముఖ్యం అని అన్నారు. కోర్టు విధులకు



సంభందించి స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీడర్ (కార్యాచరణ ప్రణాళిక) ను అవలంభించాలి అన్నారు. కేసు ట్రైల్స్ కు సంభందించి ఎప్పటికప్పుడు సిడి ఫైల్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. బాధితులను, సాక్షులను చైతన్య పరచాలని అన్నారు. కేసుల్లో నిందుతులకు శిక్షలు పడితేనే నేరాలు నియంత్రంలోకి వస్తాయని అని అన్నారు, కేసులు పెండింగ్ లేకుండా దర్యాప్తును సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, ఏఆర్ డి.ఎస్.పి నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, డి సి ఆర్ బిఇన్స్పెక్టర్ హరిబాబు, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సై లు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

## నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న అధికార యంత్రాంగం

## తరుగు, తాలు పేరుతో కోతలకు చెక్ పెట్టిన కలెక్టర్

## అక్రమార్కులపై క్రిమినల్ కేసులునమోదు

## మరో వారం రోజుల్లో ముగియనున్న కొనుగోళ్లు



*భువనగిరి, ,మే 13 ప్రభాతవార్త:*

గతానికి భిన్నంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం తూకాల్లో జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక పర్యవేక్షణలో వేగం పెంచారు. ఈ యాసిన్ సీజన్ లో కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం ఎటువంటి ఏర్పాటు చేయకపోయినా చేసినట్లు తప్పుడు రికార్డులు సృష్టించి లక్షల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు ,ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ కు అందాయి. దీంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి జిల్లా సివిల్ సప్లై జిల్లా సహకార శాఖ , జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల పర్యవేక్షణలో నిరంతరం కేంద్రాలను తనిఖీచేసేలా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు .దీంతో సంబంధిత శాఖ అధికారులు నిరంతరం కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేయడంతో పాటు కేంద్రాల్లో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు క్షేత్రస్థాయి నుండే జిల్లా అధికారులకు వివరిస్తుండడంతో దాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియ సాఫీగా ముందుకు సాగుతుంది. ఎక్కడ ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకునేలా చర్యలు చేపట్టిన కలెక్టర్ అక్రమాలకు పాల్పడిన బాధ్యులను ఉపేక్షి ంచకుండా సస్పెండ్ చేస్తూ అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేయడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో విధుల పట్ల అలసత్వం ప్రదర్శించిన పోచంపల్లి మండలంలో సహకార సంఘం సీఈఓ ను సస్పెండ్ చేయడంతో పాటు రాజాపేట మండలంలో ఏకంగా కొంతమంది వ్యాపారులు రైతుల పేరిట కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పోసి అమ్ముతున్నారన్న సమాచారం అందుకున్న కలెక్టర్ భువనగిరి ఆర్డిఓ ,జిల్లా సివిల్ సప్లై అధికారులను తక్షణమే క్షేత్రస్థాయిలోకి పంపించారు .వ్యాపారం చేసే వ్యక్తులు ధాన్యం పోసారని నిర్ధారణ కావడంతో సదరు వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సుమారుగా 1000 బస్తాల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విధుల పట్ల అలసత్వం ప్రదర్శించారని స్థానిక ఏ ఇ ఓను సస్పెండ్ చేయడంతో పాటు సెంటర్ ఇంచార్జిని విధుల నుండి రిమూల్ చేశారు. ఇది ఇలా ఉండగా తాలూ ,తరుగు పేరుతో గతంలో కొంతమంది మిల్లర్లు బస్తకు రెండు కిలలో చొప్పున తూకలో బరువు వ్యత్యాసం వచ్చిందని ట్రక్ షిట్లను దిద్దేవారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన రైతు వారి వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసిన తర్వాతనే మిల్లులోకి లారీలు వెళ్లాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ కావడంతో ఈ సీజన్ లో అక్రమార్కుల ఆటలు సాగకుండా పోయాయి. దీంతో రైతులకు కొండంత ఉపశమనం లభించింది. ఇప్పటివరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించగా అందులో ఐకెపి ఆధ్వర్యంలో 127, పిఎసిఎస్ ఆధ్వర్యంలో 237 ,ఎఫ్ పిఓ ఆధ్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఇందులో ఇప్పటికే ధాన్యం తూకాలు ముగియడంతో 62 కొనుగోలు కేంద్రాలను మూసి వేశారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారుగా 23వేల,487 మంది రైతుల నుంచి 2, లక్షల 4వేల 929 మెట్రిక్ ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు చేసినట్లు, అందుకుగాను 473.57 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరిగేలా ప్రభుత్వానికి నివేదికలు పంపించగా ఇప్పటివరకు 373.81 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసినట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మరో వారం రోజుల్లో దాన్యం తూకాలను పూర్తిచేసేలా జిల్లా జాయింట్ కలెక్టర్ జి వీరారెడ్డి ఎప్పటికప్పుడు సివిల్ సప్లై ,సహకార శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ సాఫీగా కొనుగోలు పూర్తి అయ్యేలా చేసిన ఏర్పాట్లు సఫలీకృతం అవుతున్నాయి.

# పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గణేష్ ఎన్నిక

*అడ్డగూడూరు, మే 13 ప్రభాతవార్త:*

పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన కందుకూరి గణేష్ ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ తనకు అప్పగించిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని ఆయన అన్నారు. శాస్త్రీయ విద్యా విధానం కోసం పోరాటం చేస్తానని చెప్పారు. విద్యార్థుల సమస్యల పట్ల, వారి హక్కుల పరిష్కారంపై కృషి చేస్తామని తెలిపారు. దోపిడి పీడన అణచివేతలేని మహోన్నత విలువలు కలిగిన సమ సమాజాన్ని నిర్మించాలన్నదే తన లక్ష ్యమన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభించక ముందే పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లు అందించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకునేలా బోధన ఉండాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదిగేలా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం చివ్వెంల మండలంలోని ముదురాజుపల్లి లో స్వామి నారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్ నందు క్వాలిటీ ఎడ్యుకేషన్ పై ఉపాధ్యాయులకు జరుగుతున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు నిబద్ధతతో పనిచేసి ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థానం చేరుకునేలా చూడాలని, సమాజంలోని అసమానతలు తొలగాలంటే విద్య ముఖ్య పాత్ర పోషిస్తుందని, అట్టి విద్యను అందించే ఉపాధ్యాయులపై గురుతరమైన బాధ్యత ఉందని కలెక్టర్ తెలియజేశారు. వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక బోధనపై ఉపాధ్యాయులకు మార్గ నిర్దేశం చేశారు. విద్యా సంవత్సరానికి గాను ప్రత్యేక ప్రణాళికలు రచించి ఆగస్టు 15లోగా ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం, గణితంలో చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమానికి మండల రిసోర్స్ పర్సన్స్, ఆంగ్లము, గణితము, సాంఘిక శాస్త్రానికి సంబంధించిన పాఠశాలల సహోఉపాధ్యాయులు, కోదాడ, తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, కోఆర్డినేటర్లు జనార్దన్, పూలమ్మ, స్వామి నారాయణ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఆర్ పి రాంబాబు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గృహాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలి

*సూర్యాపేట టౌన్, మే 13, ప్రభాతవార్త:*



పురపాలక సంఘము,సూర్యాపేట పట్టణంలో అమృత్ పథకం 2.0 లో జరుగుచున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, వాటర్ సప్లేయి ట్యాన్క్ పైపు లైన్ హెర్త్ వర్కు పనులను రానున్న వర్షాకాలం లోపు పూర్తి చేయాలి అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు,మంగళ వారం రోజున మున్సిపల్ కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశం లో మున్సిపల్ ,పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ వారితో నిర్వహించారు.. ఈ సందర్భంగా పట్టణంలో నీటి సరఫరా సక్రమంగా అయ్యేవిధంగా చూడాలి అని ప్రతి ఇంటిలో ప్రజలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూమిలో నీటి శాతం పెంపొందించుకోవాలని అన్నారు. భవన నిర్మాణం అనుమతులు లేకుండాభవనాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవాలన్నారు, ఏల్ ఆర్ ఎస్ దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 31 లోపు 25!! రిబేట్ తో పేమెంట్ చెల్లించాలి అని ఎల్ ఆర్ ఎస్ లేకుండా ఉంటే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వవొద్దు అన్నారు. పట్టణంలో రానున్న వర్షా కాలం లోపు పట్టణంలో నాలాలో మరియు పెద్ద డ్రైన్ లలో షీల్ట్100!! తొలిగించాలి అన్నారు,షీల్ట్ మెజర్మెంట్ రికార్డ్ ,స్టాక్ రిజిస్టర్ లను మెయింటనెన్స్ చేయాలి అన్నారు,పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు కు ప్రతి పాదనలు సమర్పించాలి అన్నారు,పట్టణంలో పెట్టిన ప్రతి మొక్కను కాపాడాల్సిన బాధ్యత ప్రజల పై ఉందన్నారు, నర్సరీలు,పార్కులు నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలి అన్నారు, ఇంటి పన్నులు సకాలంలో వసూలు చేసి భువన్ సర్వే ను పకడ్బందీగా నిర్వహించ వలసిందిగా రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు,సానిటేషన్ నిర్వహణ సక్రమంగా నిర్వహించి రోడ్ల వెంట, మురికి కాలువలలో చెత్త వేసే వారిపై చర్య తీసుకోవాలి అని సానిటరీ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు, నాణ్యత తో పనులు జరిగే విధంగా టెక్నికల్ పర్సన్లు, ఇంజనీర్లు ఫీల్డ్ మీద ఉండి పనులు చేయించాలి అన్నారు, వార్డు అధికారులు విధిగా ప్రతి రోజు ఫీల్డ్ లో ఉండి జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలి అని వార్డ్ పరిధిలో కొత్తగా ఇంటి నిర్మాణం చేసే వారిని గుర్తించి ఇంకుడు గుంత లు నిర్మాణము చేయించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఇఇ జీ.సత్యనారాయణ,మున్సిపల్ ఇఇ యం.కిరణ్,డి.ఇ సత్యా రావు,రమాదేవి,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి టీపీఎస్ శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.